## ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కారం : అదనపు కలెక్టర్ నగేష్


దరఖాస్తులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

**మెదక్ టౌన్, జనవరి 5, ప్రభాతవార్త :** ప్రజా వాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ సోమవారం అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భూ సంబంధిత దరఖాస్తులు 32, పెన్షన్ 10, ఇందిరమ్మ ఇళ్లు 2, ఇతర 18, తో కలిపి మొత్తం 64 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్ఓ భుజంగరావు, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట వార్త

## నేడు సంగారెడ్డి జిల్లాలో తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్ పర్యటన

**సంగారెడ్డి బ్యూరో, జనవరి 5, ప్రభాతవార్త:** రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌తో పాటు కమిషన్ సభ్యులు ఈ నెల 6న సంగారెడ్డి జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. జనవరి 6న ఉదయం హైదరాబాద్ నుంచి బయలుదేరి, ఉదయం 10.30 గంటలకు కోహిర్ మండలం సజ్జాపూర్ గ్రామానికి చేరుకుని బ్యాగరి రాములుకు నష్టపరిహారాన్ని పంపిణీ చేస్తారనీ, అనంతరం ఉదయం 11 గంటలకు జహీరాబాద్ మండలం రంజోల్‌లోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గర్ల్స్ జూనియర్ కళాశాలను సందర్శిస్తారని తెలిపారు. తదుపరి సంగారెడ్డి కలెక్టరేట్‌కు చేరుకుని, మధ్యాహ్నం 2 గంటలకు జిల్లాస్థాయి సమీక్షా సమావేశం నిర్వహిస్తారని, సమావేశంలో భూ సమస్యలు, అట్రాసిటీ కేసులు, ఎస్సీ-ఎస్టీలకు సంబంధించిన ఆర్ఓఆర్ అమలు, బ్యాక్లాగ్ ఖాళీలు తదితర అంశాలపై సమీక్షి ంచనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలు, తహసీల్దారులు, ఎంపీడీవోలు, డీసీఓలు, ఆర్సీఓలు, సంగారెడ్డి మరియు జహీరాబాద్ మునిసిపల్ కమిషనర్లు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ / పబ్లిక్ ప్రాసిక్యూటర్ తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సూచించారు.


వివిధ శాఖల అధికారులతో మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

## టిజీవో సేవలు అమోఘం : కలెక్టర్ రాహుల్‌రాజ్

**మెదక్ టౌన్, జనవరి 5, ప్రభాతవార్త :** కలెక్టర్ కార్యాలయంలో టిజిఓస్ యూనియన్ తరపున మెదక్ జిల్లా కలెక్టర్‌కు, జాయింట్ కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీజీవో జిల్లా అధ్యక్షుడు విఠల్ సెక్రెటరీ నాగభూషణం ట్రెజరర్ శ్రీనివాస్ అసోసియేట్స్ ప్రెసిడెంట్ ఎల్లయ్య, వైస్ ప్రెసిడెంట్ వేణు, జాయింట్ సెక్రెటరీ నాగరాజు, ఆర్గనైజర్ సెక్రెటరీ సుదర్శన్, ఆఫీస్ సెక్రటరీ బాల్‌రెడ్డి డిపిఆర్ఓ రాజు, లింగేశ్వర్‌తోపాటు వివిధ శాఖలకు చెందిన హెచ్వోడీస్ దేవకుమార్, ఎల్లయ్య, శ్రీనివాస్, అనిల్‌కుమార్ పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో మాట్లాడుతూ మంచిగా పనిచేసి తెలంగాణలో మెదక్ జిల్లాను ముందు వరుసలో ఉంచాలన్నారు.

## ప్రజావాణి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి

### సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య


ప్రజావాణిలో దరఖాస్తుల స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**సంగారెడ్డి మున్సిపాలిటీ, జనవరి 5, ప్రభాతవార్త:** ప్రజావాణిలో వచ్చిన సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులకు సూచించారు. కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజలనుంచి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అడిషనల్ కలెక్టర్లు మాధురి, పాండు, నారాయణఖేడ్ సబ్‌కలెక్టర్ ఉమాహారతితో కలిసి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జీదారులు భూ సమస్యలు, ఆసరా పింఛన్లు, ఉద్యోగ కల్పన, తదితర అంశాలతోపాటు పంచాయతి,వ్యవసాయ, డిఎండబ్ల్యూఓ హౌసింగ్, లేబర్, పిడబ్ల్యూడి, డిఆర్డిఓ, మున్సిపల్, రెవెన్యూ, బి సిడిఓ, మైన్స్, డిఎస్‌సిఓ తదితర శాఖలకు సంబంధించిన ఫిర్యాదులను కలెక్టర్ కు అందజేశారు. ఆయా వినతులను పరిశీలించి ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు. ప్రజావాణిలో 42 అర్జీలు అందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, రెవిన్యూ డివిజనల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, కలెక్టరేట్ ఏఓ, ప్రజలు పాల్గొన్నారు.

### విద్యా, క్రీడల్లో ప్రతిభ చూపిన బాలికలకు అవార్డులు ప్రదానం...

**సంగారెడ్డిమున్సిపాలిటీ, జనవరి 5, ప్రభాతవార్త :** బేటి బచావో బేటి పడావో కార్యక్రమంతో బాలికల బంగారు భవిష్యత్‌కు పునాది పడుతుందని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా సాధికారిత కేంద్రం ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా జిల్లాస్థాయిలో విద్యా, క్రీడా రంగాలలో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య కిట్లు,అవార్డు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, బాలికలు అన్ని రంగాలలోనూ ముందంజలో నిలుస్తూ జిల్లాకు గర్వకారణంగా మారుతున్నారని, ప్రభుత్వం బాలికల సాధికారతకు అనేక పథకాలను అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రతి విద్యార్థికి ఒక బ్యాగ్, ట్రాక్ సూట్, వాటర్ బాటిల్, మోటివేషనల్ పుస్తకం, టీషర్ట్‌తో పాటు అవార్డు సర్టిఫికెట్‌ను అందజేశారు.

**అవార్డులు అందుకున్న విద్యార్థులు:** ఎం.రంజన్‌కుమారి, భావన, మాళ్విక, అశ్విని, ఋత్విక్‌రెడ్డి, వైష్ణవి,ఎం.శైలజ, పి.గౌతమి, భూమిక, ప్రవళిక. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మాధురి, పాండు, సబ్ కలెక్టర్ ఉమాహారతి, జిల్లా సంక్షేమ అధికారి కె.లలితకుమారి, జిల్లా సమన్వయకర్త పల్లవి, అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## దేవాలయాలను అభివృద్ధి చేసి సమస్యలు పరిష్కరించాలి

**కొండపాక, జనవరి 5, ప్రభాతవార్త :** రాష్ట్ర దేవాదాయ దర్మాదాయ శాఖ కమిషనర్ కృష్ణవేణిని హైదరాబాద్‌లోని కార్యాలయంలో సోమవారం అర్చక సంఘం సిద్దిపేట జిల్లా అధ్వర్యంలో కలిసి వినతిపత్రం అందించారు. దేవాలయాలను అబివృద్ధిచేసి, సమస్యలను పరిష్కరించాలని అమెను కోరగా అమె సానుకూలంగా స్పందించినట్లు అయన తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు బూర్గోజు బాలబ్రహ్మం జిల్లా అధ్యక్షులు నందబాల శర్మ, ప్రధాన కార్యదర్శి జంగం వీరభద్రయ్య, కోశాధికారి రాజా మనోహర శర్మ, మాణిక్యప్రభు, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన జాతీయస్థాయి బాడీబిల్డింగ్ పోటీలు

### ఓవరాల్ ఛాంపియన్‌గా ఓం ప్రకాష్

### మెన్స్ ఫిజిక్ ఛాంపియన్ ఆఫ్ చాంపియన్ గా షోయబ్

పటాన్ చెరు: జనవరి 05, ప్రభాతవార్త : పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సౌజన్యంతో పటాన్ చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన జాతీయస్థాయి బాడీ బిల్డింగ్ ఛాంపియన్షిప్ పోటీలు ఆదివారం రాత్రి అట్టహాసంగా ముగిసాయి. వివిధ రాష్ట్రాల నుండి సుమారు 250 మందికి పైగా బాడీ బిల్డర్లు పోటీలలో పాల్గొని తమ దేహదారుడ్యాలను ప్రదర్శించారు. సోమవారం తెల్లవారుజాము వరకు హోరాహోరీగా పోటీలు కొనసాగాయి. పటాన్ చెరు నియోజకవర్గం చరిత్రలోనే మొట్టమొదటిసారిగా నిర్వహించిన బాడీ బిల్డింగ్ ఛాంపియన్షిప్ పోటీలు అందరినీ అలరించాయి. బాడీ బిల్డర్ల ప్రదర్శన ప్రతి ఒక్కరిని మంత్రముగ్ధుల్ని చేశాయి. ఓవరాల్ బాడీబిల్డింగ్ ఛాంపియన్ గా ఓం ప్రకాష్, మెన్స్ ఫిజిక్ ఛాంపియన్ ఆఫ్ చాంపియన్ గా షోయబ్ లు ఘన విజయం సాధించారు. వీరికి 50 వేల రూపాయలు చొప్పున ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సోదరుడు, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, కుమారుడు గూడెం విక్రమ్ రెడ్డిల చేతులమీదుగా నగదు బహుమతులు, ట్రోఫీలు అందజేశారు. పోటీల ఏర్పాటులో కీలకపాత్ర పోషించిన ఓమర్, షకీల్.లను ప్రత్యేకంగా అభినందించారు.



ట్రోఫీ అందిస్తున్న దృశ్యం

# పరిశ్రమల అభివృద్ధికి భూసేకరణ కీలకం

### సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య


సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**సంగారెడ్డి మున్సిపాలిటీ డిసెంబర్ 5, ప్రభాతవార్త:** జిల్లాలో పరిశ్రమల అభివృద్ధికి భూసేకరణ అత్యంత కీలకమని, భూసేకరణకు భూములు ఇచ్చిన రైతులకు చెల్లించాల్సిన పరిహార అవార్డుల్లో ఎలాంటి ఆలస్యం జరగకూడదని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో నిమ్జ్, రెవెన్యూ,టీజీఐఐసీ అధికారులతో భూసేకరణ పై నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ ఈ మేరకు సూచనలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల స్థాపనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. టీజీఐఐసీ ప్రాజెక్టులకు 12,635 ఎకరాల అవసరం కాగా, ఇప్పటివరకు 6,500 ఎకరాల భూసేకరణ పూర్తయినట్లు వెల్లడించారు. పెండింగ్‌లో ఉన్న భూసేకరణ ప్రక్రియలను త్వరగా పూర్తిచేసి, చట్టబద్ధ ప్రయోజనాలతోకూడిన పరిహార అవార్డులు రైతులకు ఎలాంటి ఆలస్యం లేకుండా సకాలంలో చెల్లించాలని అధికారులను ఆదేశించారు. నిమ్జ్ ఫేజ్-1 పరిధిలో మిగిలిఉన్న భూముల స్వాధీనాన్ని వేగవంతంచేసి, నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు అప్పగించాలని సూచించారు. ఫేజ్-1లో బర్దిపూర్, ఎల్గోయిగ్రామాల రైతులకు తక్షణ ప్రయోజనం కలిగేలా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ మాధురి, నిమ్జ్ ప్రత్యేక అధికారి విశాలాక్షి, టీజీఐఐసీ జోనల్ మేనేజర్ రతన్ రాథోడ్ సంగారెడ్డి, జహీరాబాద్ ఆర్డీఓలు రాజేందర్, దేవుజా,అధికారులు పాల్గొన్నారు.

**ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలిగించొద్దు...**

**సంగారెడ్డి మున్సిపాలిటీ, జనవరి 5, ప్రభాతవార్త :** సింగూర్ డ్యాం మరమ్మతుల నేపథ్యంలో ప్రజలకు తాగునీటికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందస్తు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. సింగూర్ డ్యాం మరమ్మతులలో భాగంగా సింగూర్ జలాశయంనుంచి నీటిని 517.5 లెవెల్ వరకు ఖాళీ చేయనున్న నేపథ్యంలో ఏర్పడే పరిణామాలు, తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, తాగునీటిపై ప్రభావం చూపే గ్రామాలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, నీటిని వదలడంతో ప్రభావిత మయ్యే ఇంటెక్‌వెల్స్ వివరాలు,బల్క్‌నీటి సరఫరాకు ప్రత్యామ్నాయ మార్గాలు, సింగూర్ కింద ఉన్న ఆయకట్టు ప్రాంతాలు, ఆయా ప్రాంతాల రైతులకు ముందస్తు సమాచారం అందించే అంశాలపై సోమవారం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ నీటిపారుదల, మిషన్ భగీరథ, హెచ్ఎండబ్ల్యూఎస్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ ఎస్ఈ రఘునాథ్‌రావు మాట్లాడుతూ, సింగూర్ జలాశయం నుండి 517.5 లెవెల్ వరకు సుమారు 40 రోజులపాటు దశలవారీగా (ఫేస్డ్ మేనర్) పవర్ హౌస్ ద్వారా నీటిని విడుదల చేయనున్నట్లు తెలిపారు. అయినప్పటికీ జలాశయంలో 8.17 టీఎంసీల నీటి నిల్వ మిగులుతుందని, అందులో సుమారు 8 టీఎంసీల నీటిని తాగునీటి అవసరాలకు వినియోగించవచ్చని కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సింగూర్‌నీటిని 517.5 లెవెల్ వరకు ఖాళీ చేయనున్న నేపథ్యంలో మిగిలిన 8.17 టీఎంసీల నీటిని, ఎగ్జిస్టింగ్ సోర్స్‌ల ద్వారా ప్రజలకు తాగునీటి అవసరాలకు సరఫరా చేసేలా సమగ్ర యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు తాగునీటి విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. డ్యాం మరమ్మతుల సమయంలో ఆయా గ్రామాల రైతులకు ముందస్తు సమాచారం అందించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో అడిషనల్ కలెక్టర్ పాండు, మిషన్ భగీరథ ఎస్ఈ రఘువీర్, ఈఈలు, నీటి పారుదల శాఖ ఈఈ భీమ్, హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులు పాల్గొన్నారు.


సర్పంచుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడికి సన్మానిస్తున్న సర్పంచ్‌లు

## గ్రామాల అభివృద్ధికి సర్పంచ్‌లు తోడ్పడాలి

### సర్పంచుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు శంకర్‌యాదవ్

**మెదక్ టౌన్, జనవరి 5 ప్రభాతవార్త:** గెలిపించిన ప్రజలకు గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం మెదక్‌లోని వెంకటేశ్వర గార్డెన్స్‌లో జిల్లా సర్పంచ్‌ల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శంకర్‌యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడిగా గోపాల్‌రెడ్డిని ఎన్నుకోవడం జరిగింది. అనంతరం నూతన జిల్లా అధ్యక్షుడికి జిల్లా గ్రంధాలయ చైర్మన్ సుహాసినిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్‌తో కలిసి శంకర్ యాదవ్‌ను శాలువతో సత్కరించి, సర్టిఫికెట్ అందజేశారు. అనంతరం శంకర్‌యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాయతీకి రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలు ఇవ్వనుందన్నారు. జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలను కలిసి సమస్యలను వివరించి నిధులను ఇవ్వాలని కోరుతూ ఇచ్చిన నిధులను వినియోగించుకుని గ్రామంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. సర్పంచ్‌లుగా గెలుపొందిన మన పైన నమ్మకం పెట్టుకున్న గ్రామంలో ప్రజల సమస్యలను పరిష్కరించే విధానంగా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఉందని గుర్తు చేశారు. ప్రజలు ఇచ్చిన 5 సంవత్సరాల సమయాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని కృషి చేయాలని అన్నారు.


రాహుల్‌గాంధీపై రాసిన పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి

## కార్యకర్తలకు, నాయకులకు అండగా ఉంటా : సిఎం

**సిద్దిపేట రూరల్, జనవరి 5, ప్రభాతవార్త :** త్వరలో జరగనున్న సిద్దిపేట మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు కైవసం చేసుకొని మున్సిపల్‌లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని సిఎం రేవంత్‌రెడ్డి సూచించారని టిపిసిసి సభ్యుడు, బిఎన్ఆర్‌కెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దరిపల్లి చంద్రం తెలిపారు. హైదరాబాద్‌లోని అసెంబ్లీ ఆవరణలో దరిపల్లి చంద్రం బంధువు వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీపై రాసిన ఓట్ ఆఫ్ ది నేషన్ పుస్తకాన్ని సిఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించినట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ సర్కార్ రెండేళ్ల పాలనలో పేదల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గడగడపకు తీసుకెళ్లి వివరించాలని సిఎం సూచించినట్లు తెలిపారు. కాగా దరిపల్లి చంద్రంను సిఎం రేవంత్‌రెడ్డి ఆప్యాయంగా పలకరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి, నాయకులు ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉత్తమ డ్రైవర్‌కు సత్కారం

**చిన్నకోడూరు, జనవరి 5,ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎల్లాయిపల్లి గ్రామానికి చెందిన ఆర్టీసి డ్రైవర్ బద్దం సంజీవరెడ్డికి రాష్ట్రస్థాయి ఉత్తమ డ్రైవర్‌గా అవార్డు లభించింది. దీంతో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు, చంద్లాపూర్ సర్పంచ్ సురగోని శేఖర్‌గౌడ్ సోమవారం శాలువాతో ఘనంగా సత్కారించారు. భవిష్యత్‌లో మరిన్ని ఉత్తమ అవార్డులు అందుకోవాలని అకాక్షించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు తొట్టెల నరసింహులు, రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


ఉత్తమ డ్రైవర్‌ను సత్కారిస్తున్న దృశ్యం

## ఓటు వేయలేదని కుల బహిష్కరణ

### బాధితుడు చల్లారం మధుసూదన్‌రెడ్డి

**నంగునూర్, జనవరి 5, ప్రభాతవార్త :** ఓటు వేయలేదని కుల బహిష్కరణ చేసిన సంఘటన సిద్దిపేట జిల్లా నంగునూర్ మండలం తిమ్మాయిపల్లి గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ఓటు వేయలేదనే నెపంతో రెడ్డి కుల సంఘం నాయకులతో కలిసి సర్పంచ్ అభ్యర్థి చల్లారం వెంకటకృష్ణారెడ్డి దాడికి పాల్పడి కుల బహిష్కరణ చేశారని బాధితుడు చల్లారం మధుసూదన్‌రెడ్డి ఆరోపించారు. ఆదివారం తనను ఇంటి నుంచి రెడ్డి సంఘం భవనం వద్దకు పిలుపించుకొని అనుచరులతో కలిసి దాడిచేశాడని బాధితుడు తెలిపాడు. గతంలో తన తండ్రి దేశమంతారెడ్డిని రెడ్డి సంఘం అధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. మొన్నటి సర్పంచ్ ఎన్నికలలో రెడ్డి కులానికి చెందిన వ్యక్తికి కాకుండా బీసీ కులానికి చెందిన వ్యక్తికి సపోర్ట్ చేశామనే కారణంతో అధ్యక్ష పదవికి మీరు అర్హులు కాదని, అలాగే కులం నుంచి బహిష్కరిస్తున్నామంటూ దాడికి పాల్పడ్డారని బాధితుడు ఆరోపించాడు. చల్లారం వెంకట కృష్ణారెడ్డితో పాటు తన వెంట ఉండే కొందరి అనుచరులతో తనకు ప్రాణ భయం ఉందని పోలీసులు తనకు రక్షణ కల్పించాలని బాధితుడు కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

## 8 నుంచి మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్

**కొండపాక, జనవరి 5, ప్రభాతవార్త :** అనంతుల ప్రశాంత్ చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో కొండపాకలో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ వాల్ పోస్టర్‌ను సిద్దిపేటలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు క్రీడలకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను అవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ మాజీ ఎంపిపి అనంతుల శారద స్మారకార్థం ఈ నెల 8 నుండి క్రికెటన టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. చదువుతోపాటు యువత క్రీడల్లోను అసక్తి కలిగి ఉండాలని ఆయన సూచించారు. క్రీడలతో శరీరక దారుఢ్యంతోపాటు మానసిక ఆనందం లభిస్తుందన్నారు. అసక్తి గల క్రీడకారులు పోటీల్లో పాల్గొని విజయవంతం చేయాలని అయన కోరారు. మొదటి బహుమతి రూ॥ 50 వేలు, రెండవ బహుమతి రూ॥ 25 వేలు అందించనున్నట్లు అయన తెలిపారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగం, మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


క్రికెట్ వాల్ పోస్టర్‌ను అవిష్కరిస్తున్న హరీష్‌రావు


వివరాలు తెలుపుతున్న గజ్వేల్ ఏసిపి నరసింహులు

## మహిళ హత్య కేసును ఛేదించిన పోలీసులు

**వర్గల్, జనవరి 5 (ప్రభాతవార్త):** గుర్తు తెలియని వ్యక్తి ఇటీవల మహిళను హత్యచేసి నాచారం గ్రామ శివారులో పడవేసిన కేసును గౌరారం పోలీసులు ఛేదించారు. సోమవారం గౌరారం పోలీస్‌స్టేషన్‌లో గజ్వేల్ ఏసిపి నరసింహులు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నిందితుని వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఏసిపి నరసింహులు మాట్లాడుతూ మెదక్ జిల్లా మాసాయిపేట మండలం కొప్పులపల్లి గ్రామానికి చెందిన బధనపురం పెంటయ్య(30) అశోక్ లేలాండ్ వాహనం నడపడంతోపాటు జల్సాల కోసం దొంగతనాలు చేసేవాడని తెలిపారు. అతనిపై మనోహరాబాద్, నర్సాపూర్, మెదక్,గజ్వేల్, కామారెడ్డి పోలీస్‌స్టేషన్లలో కేసులు ఉన్నాయని, అతడిని మనోహరాబాద్ పోలీసులు అరెస్ట్‌చేసి రిమాండ్‌కు పంపగా నాలుగు నెలల పాటు జైలులో ఉన్నాడని తెలిపారు. నెల రోజుల క్రితం బయటకు వచ్చిన పెంటయ్య చేగుంటలో ఉన్న కల్లు డిపోలో కల్లు తాగుతుండగా ఇస్లాంపూర్ గ్రామానికి చెందిన మంతూర్ కల్పనతో పరిచయం ఏర్పడింది. తరచుగా వారు ఫోన్‌చేసుకొని మాట్లాడుకోవడంతోపాటు అప్పుడప్పుడు కలుసుకునేవారు. గత నెల 31వ తేదీ సాయంత్రం 7 గంటల ప్రాంతంలో కల్పన పెంటయ్యకు ఫోన్‌చేసి ఈ రోజు దావత్ చేసుకుందామని చెప్పగా నిందితుడు అశోక్ లేలాండ్ వాహనం తీసుకొచ్చి కల్పనను చేగుంటలో ఎక్కించుకొని అక్కడే బిర్యానీ, బీర్లు తీసుకొని నాచారం గ్రామ శివారులోగల బ్రిడ్జ్ వద్ద తాగి తిన్నారని తెలిపారు. తర్వాత కల్పన నిందితుడిని రూ.10వేలు కావాలని డిమాండ్ చేయగా అంత డబ్బు తనవద్దలేదని చెప్పగా, నీపై పోలీస్‌స్టేషన్‌లో రేప్, ఛీటింగ్ కేసు పెడతానని బెదిరించింది. దీంతో మళ్లీ జైలుకు పోతానని భయపడిన పెంటయ్య వాహనంలో ఉన్న తాడు తీసుకొని కల్పన మెడకు బిగించి హత్య చేసి మృతదేహాన్ని నాచారం గ్రామ శివారులోగల సిరి సీడ్స్ కంపెనీ దగ్గరలో పడేశాడు. ఆమె ఫోన్‌ను గజ్వేల్ గ్రామ శివారులో పగలగొట్టి సాక్ష్యాలు లేకుండాచేయడానికి ప్రయత్నించినట్లు పేర్కొన్నారు. నిందితుడి వద్ద ఫోన్‌తోపాటు అశోక్ లేలాండ్ వాహనం, హత్య చేయడానికి వాడిన తాడును సీజ్‌చేసినట్లు తెలిపారు. కేసును ఛేధించిన గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్‌రెడ్డి, గౌరారం ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి, సిబ్బంది విష్ణుచందర్, పర్శరాములు, సయ్యద్ ఖాజాలను ఏసిపి అభినందించారు.

## పేకాటరాయుళ్ల అరెస్ట్.. రూ. 26వేల నగదు స్వాధీనం

**పాపన్నపేట, జనవరి 5, ప్రభాతవార్త :** నిర్మానుష్య ప్రదేశంలో కొందరు జూదం ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు ప్రత్యేక, పాపన్నపేట పోలీసులు దాడులు నిర్వహించి సోమవారం కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని లింగాయిపల్లి గ్రామ శివారులోని నిర్మానుష్య ప్రదేశంలో జూదం ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను పట్టుకొని పేకముక్కలు 26వేల ఒకవంద ఎనభై మూడు రూపాయలతో పాటు ఐదు చరవాణిలను స్వాధీనం చేసుకొని ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## అక్రమ మద్యం స్వాధీనం.. ఇద్దరి అరెస్ట్

**జహీరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త:** అక్రమంగా ఇతర రాష్ట్రాల నుంచి తరలిస్తున్న నాన్‌పెయిడ్ మద్యం సీసాలను ఎక్సైజ్ పోలీసులు మండల పరిధిలోని చిరాగ్‌పల్లి ప్రాంతంలో జాతీయ రహదారిపై సోమవారం స్వాధీనం చేసుకున్నారు. జాతీయ రహదారిపై వాహనాలను ఎక్సైజ్ పోలీసులు తనిఖీ చేస్తుండగా అటుగా వచ్చిన వాహనాన్ని తనిఖీ చేయగా నాన్‌పెయిడ్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ బాటిళ్లు, ఎండీఎం డ్రగ్స్‌లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. 0.42 గ్రాముల ఎండీఎంఎ డ్రగ్స్, 13.8 లీటర్ల ఎన్‌డీపీఎల్, 8.8 లీటర్ల మద్యం బాటిళ్లను స్వాదీనం చేసుకున్నట్లు మెదక్ డిప్యూటీ కమిషనర్ హరికిషన్ తెలిపారు. అక్రమంగా మద్యాన్ని, డ్రగ్స్‌ను తరలిస్తున్న అనురుథ్‌రెడ్డి, జగదీష్‌వర్మ, ఎస్ రమేష్‌లను అరెస్టుచేసి జహీరాబాద్ ఎక్సైజ్ ఠాణాకు తరలించినట్లు పేర్కొన్నారు. తనిఖీల్లో సంగారెడ్డి డిటిఎస్, జహీరాబాద్‌బృందాలు పాల్గొన్నట్లు చెపాపరు.


పోలీసుల అదుపులో మద్యాన్ని తరలిస్తున్న వ్యక్తులు, వాహనం

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

### సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి


ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ హైమావతి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిచ్చి త్వరగా పరిష్కరించాలని సిద్దిపేటజిల్లా కలెక్టర్ కె.హైమావతి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి ఆమె మాట్లాడారు. ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే ఆర్జీలను సంబంధిత శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటే ప్రజలు సంతోషించి సంబంధిత అధికారుల సేవలను ఎప్పటికీ గుర్తుంచుకుంటారని, ప్రతి ఒక్క అధికారి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషిచేయాలన్నారు. 126 దరఖాస్తులను స్వీకరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్, డిఆర్వో నాగరాజమ్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలి**

**కొండపాక, జనవరి 5, ప్రభాతవార్త :** విద్యార్థులకు శుచి, శుభ్రత రుచితో కూడిన పోషకాహారం వండిపెట్టలని వంట సిబ్బందిని జిల్లా కలెక్టర్ కె.హైమావతి అదేశించారు.సోమవారం మర్పడ్గ జిల్లా ఉన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనం పరిశీలించారు. మెనూ ప్రకారం కిచిడి, కూర,గుడ్లు వండినట్లు వంట సిబ్బంది తెలిపారు. ఆమె భోజనం చేస్తున్న విద్యార్థులతో మాట్లాడుతూ భోజనం వండిపెడుతున్న తీరును అడగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం పెట్టలని సూచించారు. అసంపూర్తిగా పాఠశాల ప్రహరీగోడ, టాయిలెట్ల నిర్మాణం గురించి హెచ్ఎం తెలపాగా, టాయిలెట్ల నిర్మాణం పూర్తి చేసేందకు చర్యలు తీసుకోవాలని సంబంధిత ఎఈని పోన్‌లో అదేశించారు. గ్రామంలోని సబ్ సెంటర్‌ను సందర్శించి పరిశీలించారు. సబ్ సెంటర్‌లో చెత్త లేకుండా శుభ్రం చేయించాలని పంచాయతి కార్యదర్శికి సూచించారు. రిజిష్టర్‌లను పరిశీలించి, గర్భిణీలను, షుగర్, టిబి పేషంట్లను మానిటరింగ్ చేయాలని తెలిపారు. గ్రామంలోని మురికి కాలువల్లో చెత్త చెదారం నిండి ఉండడంతో అమె అసహనం వ్యక్తం చేశారు. మురికి కాలువల్లో నీటి నిల్వలతో దోమలు రావడంవల్ల అంటువ్యాధులు సోకే అవకాశం ఉంటుందని, వారంరోజుల్లో శానిటేషన్ డ్రైవ్ నిర్వహించి శుభ్రం చేయాలని కార్యదర్శిని అదేశించారు.

## మల్లన్న జాతరలో ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్‌చెరు, జనవరి 5, ప్రభాతవార్త:**
గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే జాతరలు తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. ముత్తంగి డివిజన్ పరిధిలోని పోచారం గ్రామంలో సోమవారం నిర్వహించిన శ్రీభ్రమరాంబమల్లికార్జునస్వామి కళ్యాణమహోత్సవం, జాతర కార్యక్రమంలో ఎమ్మెల్యే జిఎంఆర్ పాల్గొని, ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి శ్రీశైలంయాదవ్, పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్‌కుమార్, సీనియర్ నాయకులు కోడూరి బిక్షపతి, తలారి బిక్షపతి, రాజు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ లిస్ట్ సవరణపై బిఎల్ఓలకు అవగాహన

**మనూర్, జనవరి 5, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన మనూర్‌లోని రైతు వేదికలో సోమవారం తహసీల్దార్ బిఎల్ఓకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 2002 ఓటర్ లిస్ట్‌పై బిఎల్ఓలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ విష్ణుసాగర్, సంగ్రామ్‌రెడ్డి, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ రాజ్‌కుమార్, డిప్యూటీ తహసీల్దార్ ఆదర్శకుమార్, బిఎల్ఓ సూపర్‌వైజరరుల రామచందర్, శంకర్‌రెడ్డి, ఖాజా మైనోద్దిన్, బిఎల్ఓలు పాల్గొన్నారు.

## వెనిజులాపై అమెరికా దుశ్చర్యను ఖండించండి

**–శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన**



ప్లకార్డు ప్రదర్శన దృశ్యం

**పటాన్‌చెరు, జనవరి 5, ప్రభాతవార్త:**
వెనిజులాపై అమెరికా పాశవిక దాడిని ప్రపంచమంతా ముక్తకంఠంతో ఖండించాలని శాండ్విక్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎమ్.మనోహర్ అన్నారు. అమెరికా దుశ్చర్యను నిరసిస్తూ పటాన్‌చెరు పారిశ్రామికవాడలో శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన, ప్లకార్డ్స్ ప్రదర్శనతో నినాదాలుచేశారు. కార్యక్రమంలో శాండ్విక్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఎ.వీరారావు, జాయింట్ సెక్రటరీ వి.సదాశివరెడ్డి, కమిటీ సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయికి కుకునూరుపల్లి విద్యార్థిని

**కొండపాక, జనవరి 5, ప్రభాతవార్త:**
జాతీయ స్థాయి వాలిబాల్ క్రీడాపోటీల్లో కుకునూరుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని మహిర పాల్గొనడం సంతోషంగా ఉందని ఎంఈఒ బచ్చలి సత్తయ్య అన్నారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ, మహిర విజయం గ్రామం తోపాటు మండలానికి ఎంతో గర్వకారణమని వ్యాయామ ఉపాధ్యాయులు క్యాతం రాజ్‌కుమార్ అన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థుల సహకరంతో మహిర జాతీయస్థాయికి ఎదిగిందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై శ్రద్ధ కలిగి ఉండాలని వారు సూచించారు. జాతీయస్థాయిలో మహిర ఉత్తమప్రతిభ కనబరిచాలని బచ్చలి సత్తయ్య ఆకాంక్షించారు.

## అబద్ధాలతో కాలం వెళ్లదీస్తున్న హరీష్‌రావు

**–డిసిసి ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజుయాదవ్**

**చిన్నకోడూరు, జనవరి 5, ప్రభాతవార్త:**
గడిచిన రెండుయేళ్లలో అసెంబ్లీ సమావేశాల్లో ఏ ఒక్కరోజూ సిద్దిపేట నియోజకవర్గంలో ఉన్న సమస్యలపై మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు మాట్లాకుండా కేవలం ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకుంటూ కాలయాపన చేస్తున్నారని డిసిసి ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజుయాదవ్ మండిపడ్డారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. హరీష్‌రావుకు చిత్తశుద్ధి ఉంటే నియోజకవర్గ అభివృద్ధిపై మాట్లాడాలని ప్రాజెక్టుల్లో భూములు కోల్పోయిన రైతులకు డబ్బులు ఇవ్వకుండా గత ప్రభుత్వంలో ఇబ్బందులకు గురిచేసినవారికి డబ్బులు వెంటనే ఇప్పించేలా కృషిచేయాలని హితవు పలికారు. రేవంత్ రెడ్డిపై అర్థంపర్థంలేని ఆరోపణలు, విమర్శలుచేస్తే చూస్తూ ఉరుకోమని హెచ్చరించారు. సమావేశంలో పార్టీనాయకులు కల్లూరి నర్సింలు, రెడ్డి మహేందర్‌రెడ్డి, మీసం రాజు, బర్ల స్వామి, రాజు, కిషన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రరెడ్డి గార్డెన్‌లో బిఆర్ఎస్‌లో భారీ చేరికలు

**గుమ్మడిదల, జనవరి 5, ప్రభాతవార్త:**
గుమ్మడిదల మున్సిపాలిటీ మండల పరిధిలో బిఆర్ఎస్ పార్టీ మరింత బలపడింది. బిఆర్ఎస్ గుమ్మడిదల మండల అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం గుమ్మడిదలలోని చంద్రరెడ్డి గార్డెన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కుమార్‌గౌడ్, విజయభాస్కర్‌రెడ్డి, హుస్సేన్, సర్పంచ్ కొమ్ము శీను, మాజీ సర్పంచ్‌లు రాజశేఖర్, వేణు, మురళి, నాయకులు రాజేష్, బాలకృష్ణరెడ్డి, దేవేందర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, వెంకట్రాంరెడ్డి, మొగులయ్య సంజీవరెడ్డి, రామ్‌రెడ్డి, కుమార్, నరహరి, రాజు, పొన్నాల శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణ, రుక్మారెడ్డి, ఆంజనేయులు, గోపాల్, అశోక్, మురళి, చక్రపాణి, భాస్కర్, వార్డుమెంబర్లు, మున్సిపాలిటీ నాయకులు, మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంచేశారు.

## జ్ఞాపకాలను గుర్తుచేసిన హోంకమింగ్




గీతం విద్యార్థుల దృశ్యం

**పటాన్‌చెరు, జనవరి 5, ప్రభాతవార్త:**
హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ఇటీవల పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని హోంకమింగ్ 2025 పేరిట నిర్వహించినట్టు డైరెక్టర్ బందన్‌కుమార్ మిశ్రా సోమవారం వెల్లడించారు. ఈ సమ్మేళనం పూర్వవిద్యార్థులు, అధ్యాపకులు, ప్రస్తుతవిద్యార్థులను ఒకచోట చేర్చి, ఉమ్మడి వారసత్వం, శాశ్వత సంబంధాలవేడుకలో ఒక చిరస్మరణీయమైన మైలురాయిగా నిలిచిపోయేలా చేసిందన్నారు. అతిథులందరికీ డైరెక్టర్ మిశ్రా ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ముఖ్యంగా పూర్వవిద్యార్థుల సమన్వయకర్త స్నేహ ఎస్.రెడ్డిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

## నారాయణపూర్‌లో ఘనంగా మల్లన్న జాతర

**నర్సాపూర్, జనవరి 5, ప్రభాతవార్త:**
నర్సాపూర్ మండల పరిధిలోని నారాయణపూర్‌లో సోమవారం శ్రీ మల్లన్న ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలకు గ్రామ సర్పంచ్ దేవిసింగ్‌తోపాటు వార్డుసభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దేవిసింగ్ శ్రీమల్లన్నస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. మల్లన్న జాతరలో భాగంగా సోమవారం మల్లన్న దేవుడి కళ్యాణం, అగ్నిగుండాలు, సాయంత్రం బోనాల ఊరేగింపు, ఒగ్గుకథలు వంటి కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నియమ నిష్టలతో అంగరంగవైభవంగా ఉత్సవాలు జరుగుతున్నాయి. మల్లన్న జాతరకు పరిసర గ్రామాల ప్రజలు, గిరిజనతండాల వాసులు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొని మల్లన్నస్వామిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో గ్రామ వార్డుసభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎసిపి కార్యాలయం ఏర్పాటు చేయండి

**-సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్‌రెడ్డిని కోరిన పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి**



పోలీస్ కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

**పటాన్‌చెరు, జనవరి 5, ప్రభాతవార్త:**
నియోజకవర్గ కేంద్రమైన పటాన్‌చెరు డివిజన్ పరిధిలో పరిపాలనాసౌలభ్యం, ప్రజల అవసరాలకు అనుగుణంగా నూతన ఎసిపి కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని సైబరాబాద్ కమిషనర్ రమేష్ రెడ్డిని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. సోమవారం సైబరాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో కమిషనర్ రమేష్‌రెడ్డితో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలను ఆయనదృష్టికి తీసుకెళ్లారు. ఆసియాలోనే అతిపెద్ద పారిశ్రామికవాడగా పేరొంది, శరవేగంగా అభివృద్ధిచెందుతున్న పటాన్‌చెరు నియోజకవర్గంలో నూతనంగా చేపడుతున్న పోలీస్‌స్టేషన్ల విభజన ప్రక్రియను ప్రజల అవసరాలకు, అభిప్రాయాలకు అనుగుణంగా చేపట్టాలని ఇప్పటికే డిజిపి శివధర్‌రెడ్డికి సైతం విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ప్రధానంగా పటాన్‌చెరు నియోజకవర్గ కేంద్రంగా పనిచేయాల్సిన ఎసిపి కార్యాలయాన్ని ఆర్సీపురం పేరుతో ఆర్సీపురం కేంద్రంగా ఏర్పాటు చేశారని, దీని మూలంగా స్థానిక ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతాయని తెలిపారు. పటాన్‌చెరు పట్టణంలో జాతీయ రహదారికి ఆనుకొని ప్రజలందరికీ అనువుగా అధునాతన సౌకర్యాలతో ఇటీవల 40,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో డిఎస్పీ భవననిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామని, పనులుసైతం ప్రారంభమయ్యాయని తెలిపారు. నూతన భవనంలో పటాన్‌చెరు పేరుతో ఎసిపి కార్యాలయాన్ని ఏర్పాటుచేయాలని కోరారు. పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని కొల్లూరు పోలీస్‌స్టేషన్‌ను నార్సింగి ఎసిపి కార్యాలయం పరిధిలోకిచేర్చారని, రామచంద్రాపురం ఎసిపిపరిధిలోని చందానగర్ పోలీస్‌స్టేషన్‌కి బదులుగా కొల్లూరు పోలీస్‌స్టేషన్‌ను చేర్చాలని కోరారు. దీనివల్ల పరిపాలనాపరంగా ఎటువంటి ఇబ్బందులు తలెత్తవని తెలిపారు. పటాన్‌చెరు కేంద్రంగా పనిచేసిన ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ విభజన ప్రక్రియలో ఇస్నాపూర్ పరిధిలోకి వెళ్లడం జరిగిందని, పటాన్‌చెరు కేంద్రంగా నూతన ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన కమిషనర్ త్వరలోనే ఇందుకు సంబంధించిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు.

## యూరియా ఎరువులపై రైతులు అధైర్యపడవద్దు

**–ఎడిఎ పుణ్యవతి**

**కౌడిపల్లి, జనవరి 5, ప్రభాతవార్త:**
కౌడిపల్లి మండల రైతులు యూరియా ఎరువుల కొరతపై అధైర్యపడవద్దని ప్రస్తుతం యూరియా నిల్వలు సరిపడా ఉన్నాయని వ్యవసాయ సహాయ సంచాలకులు పుణ్యవతి పేర్కొన్నారు. సోమవారం మండలంలో స్థానికంగా ఉన్నటువంటి పిఎసిఎస్, డిసిఎంఎస్ కేంద్రాలను ఆమె ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. ఈసందర్భంగా ఆమె స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ రైతులు యూరియా కొనుగోలు సమయంలో తప్పనిసరిగా పట్టా పాస్‌బుక్, ఆధార్ కార్డు తీసుకువచ్చి భూమి వివరాలకు అనుగుణంగా యూరియా కొనుగోలు చేయాలని ఆమె అన్నారు. రైతులు కొనుగోలు చేసిన యూరియా బస్తాలతో పాటు రైతు ఆధార్ కార్డు, పట్టా పాస్‌బుక్ వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకోవాలని ఆమె డీలర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు పుణ్యవతితోపాటు మండల వ్యవసాయ అధికారి స్వప్నజాదేవ్, మహమ్మద్‌నగర్ సొసైటీ సిఈవో దుర్గాగౌడు, ఇట్టబోయిన పెద్ద కిషన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తక్కువ రెమ్యునరేషన్‌తో రీసర్వే చేయలేం

**–లైసెన్స్‌డ్ సర్వేయర్లు, జెసి నగేష్‌కు వినతిపత్రం**




జెసి నగేష్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**రామాయంపేట, జనవరి 5, ప్రభాతవార్త:**
రాష్ట్రంలో చేపడుతున్న భూ రీసర్వే కార్యక్రమంపై లైసెన్స్‌డ్ సర్వేయర్లు అసహనం వ్యక్తంచేస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన తక్కువ పారితోషికంతో పనులు నిర్వహించడం తమవల్ల కాదని స్పష్టంచేస్తూ, సోమవారం మెదక్ జెసి నగేష్‌కు, లైసెన్స్ సర్వేయర్ల తరపున కూలీ వెంకటేష్, రాంకీ, నవీన్‌నాయక్, వెంకటేష్‌గౌడ్ తదితరులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 2,000 ఎకరాల వరకు రీసర్వే పనులకు కేవలం రూ.40వేలు మాత్రమే నిర్ణయించడం దారుణమని వారు పేర్కొన్నారు. ఫీల్డ్ వర్క్, రీమెజర్‌మెంట్, మ్యాప్ సవరణలు వంటి పనులకు అయ్యే ఖర్చులకు ఈ మొత్తం ఏమాత్రం సరిపోదని ఆవేదన వ్యక్తంచేశారు. ఒక గ్రామం రీసర్వే పూర్తి కావడానికి కనీసం 6 నెలల సమయం పడుతుందని, ఇంత సుదీర్ఘకాలం తక్కువ వేతనంతో పనిచేయడం వల్ల తమ జీవనోపాధి దెబ్బతింటుందని వారు వివరించారు. తాము గతంలో సమర్పించిన విల్లింగ్ లెటర్లను, తమ లైసెన్సులను వెంటనే తిరిగి ఇచ్చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని వారు విజ్ఞప్తిచేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే నిరుపేదల అభివృద్ధి

**–చిన్నచింతకుంట సర్పంచ్ ప్యాట సరితమహేష్**

**నర్సాపూర్, జనవరి 5, ప్రభాతవార్త:**
కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కోసమే పనిచేస్తుందని, దీంతో నిరుపేదలు అభివృద్ధి చెందుతారని చిన్నచింతకుంట గ్రామసర్పంచ్ ప్యాట సరితమహేష్ అన్నారు. సోమవారం చిన్నచింతకుంట గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రభుత్వం నుండి కొత్తగా మంజూరైన రేషన్ కార్డులను అర్హులైన లబ్దిదారులకు పంపిణీచేశారు. ఈసందర్భంగా సర్పంచ్ ప్యాట సరితమహేష్ మాట్లాడుతూ గ్రామంలో నిరుపేదలైనవారికి రేషన్ కార్డులు లేక అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. గతంలో వారు రేషన్ కార్డ్ కోసం దరఖాస్తులు చేసుకోగా, గ్రామంలో పదిమంది నిరుపేదలకు 10 రేషన్ కార్డులు కొత్తగా మంజూరైనట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే నిరుపేదలకు అన్ని సంక్షేమ పథకాలు అందుతాయని ఎంతో ఉపయోగకరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వైద్య పెంటయ్య, నాయకులు నరసింహారెడ్డి, వార్డుసభ్యులు నర్సింలు, గాయత్రి, యాదగిరి, డీలర్ రవి గౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలపై నాయకులతో కమిషనర్ సమావేశం



నాయకులతో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ సత్యప్రవీణ్

**జహీరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త:**
త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలపై సోమవారం మున్సిపల్ కమిషనర్ సత్యప్రవీణ్, తహసీల్దార్ పి.దశరథ్‌లు మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ఆయా రాజకీయ పార్టీల నాయకులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేలా నాయకులు తమ వంతు సహకారం అందించాలని సూచించారు. జహీరాబాద్ మున్సిపల్‌లోకి మారిన ఆయాగ్రామాలతో కలిసి మొత్తం 37వార్డులుగా మున్సిపల్ ఏర్పడిందన్నారు. మున్సిపల్‌లో 90వేల50గా గుర్తించామని, 37వార్డులకుగాను 111 పోలింగ్‌స్టేషన్‌లు ఏర్పాటుచేశామన్నారు. ముసాయిదా ఓటరుజాబితాలో తప్పులు దొర్లితే సవరణకు, వార్డుమార్పుకు ఫారం 8 పూర్తిచేసి కార్యాలయంలో అందచేయాలన్నారు. ఈనెల 10వతారీఖు వరకు ఓటర్ ముసాయిదా లిస్టును ప్రకటించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపాలిటి అధికారులు, ఆయా రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ఈనెల 10న ఫైనల్ ఓటర్లజాబితా విడుదల

**–ఆర్డీఓ మైపాల్‌రెడ్డి**



రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో పాల్గొన్న అధికారులు

**నర్సాపూర్, జనవరి 5, ప్రభాతవార్త:**
మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నర్సాపూర్ మున్సిపల్ కార్యాలయంలో నర్సాపూర్ పట్టణంలోని 15వార్డుల డ్రాఫ్ట్ ఓటర్లజాబితాను ప్రదర్శించారు. ఈ ఓటర్లజాబితాలో ఏమైనా తప్పులు, అభ్యంతరాలు ఉంటే లిఖితపూర్వకంగా దరఖాస్తు చేసుకోవచ్చని మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్‌చరణ్‌రెడ్డి తెలిపారు. సోమవారం నర్సాపూర్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్లో భాగంగా వివిధ రాజకీయ ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశానికి నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో ఉన్న పోలింగ్‌స్టేషన్లో ఓటర్లుగా నమోదైనవారి వివరాలు పోల్‌యాప్ ద్వారా వార్డుల పునర్విభజన ప్రకారం నమోదు చేసి పోలింగ్ ఓటర్ల జాబితాలను మున్సిపల్ కార్యాలయంలో ఆర్డీవో, ఎమ్మార్వో కార్యాలయంలో ప్రదర్శించారు. ఈ మేరకు ఈ ఓటర్లలిస్టులలో ఏమైనా ఆక్షేపణలు సవరణలు, అభ్యంతరాల కోసం ప్రదర్శించామని తెలిపారు. ఇదిలా వుండగా నర్సాపూర్ మున్సిపల్ పరిధిలోని 15వవార్డులోని కొంతమంది ఓటర్లను 14వవార్డులోకి చేర్చారని తిరిగి 15వవార్డుకు ఆ ఓటర్లను చేర్చాలని కోరుతూ కాంగ్రెస్‌పార్టీ పట్టణ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్ అధికారులకు లిఖితపూర్వకంగా దరఖాస్తు చేశారు. సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మున్సిపల్ పట్టణ ప్రణాళిక అధికారి ప్రభాకర్, మున్సిపల్ మేనేజర్ మధుసూదన్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నీరు రంగు మారడానికి బ్యాక్టీరియానే కారణం

**-అపోహలు వద్దు - ప్రజలు ధైర్యంగా ఉండాలి**
**-హెటిరో యాజమాన్యం**



సంబంధిత పత్రాలను చూపుతున్న పరిశ్రమ ప్రతినిధులు

**గుమ్మడిదల, జనవరి 5, ప్రభాతవార్త:**
గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని దోమడుగు వార్డులో నల్లకుంటలో ఇటీవల నీరు ఎర్రగా మారడంతో స్థానిక ప్రజల్లో ఏర్పడిన అనుమానాలు, ఆందోళనలకు హెటిరో యాజమాన్యం పూర్తిస్థాయిలో స్పష్టత ఇచ్చింది. నల్లకుంట నీటిరంగు మారడానికి పరిశ్రమల కాలుష్యం కారణంకాదని, సహజంగా ఏర్పడే పర్పుల్ సల్ఫర్ బ్యాక్టీరియా వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని హెటిరో సంస్థ యాజమాన్యం స్పష్టంచేసింది. ఈవిషయమై హెటిరో యాజమాన్యం ఆధ్వర్యంలో పత్రికావిలేకరుల సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. సమావేశంలో నాగరాజు(డిప్యూటీ జనరల్ మేనేజర్–ఎన్విరాన్మెంట్), స్నాబి రెడ్డి(డైరెక్టర్), రామ్మోహన్‌రెడ్డి (హెచ్‌ఆర్ మేనేజర్), ఉమామహేశ్వర్‌రెడ్డి (అసిస్టెంట్ మేనేజర్) పాల్గొని మీడియాతో మాట్లాడుతూ, నల్లకుంటలో నీటి ఉష్ణోగ్రత పెరగడం, నీటిలో ఆక్సిజన్‌స్థాయి తగ్గడం వంటి సహజ కారణాల వల్ల పర్పుల్ సల్ఫర్ బ్యాక్టీరియా వృద్ధి చెంది నీటిరంగు ఎర్రగా మారుతుందని తెలిపారు. ఇది పూర్తిగా సహజప్రక్రియ మాత్రమేనని, మానవ ఆరోగ్యానికి లేదా పర్యావరణానికి ఎలాంటి హానీ లేదని స్పష్టంచేశారు. అలాగే, నల్లకుంట నీటి నమూనాలను సంబంధిత పర్యావరణ నిపుణులు, ప్రయోగశాలల ద్వారా పరీక్షించగా అన్ని నివేదికలు సాధారణంగానే ఉన్నాయని తెలిపారు. హెటిరో సంస్థ నుంచి ఎటువంటి కాలుష్యజలాలు విడుదల కావడంలేదని, సంస్థ పర్యావరణ పరిరక్షణ నిబంధనలను కఠినంగా అమలుచేస్తోందని యాజమాన్యం పేర్కొంది. ప్రజలు ఎలాంటి అపోహలకు లోనుకాక, భయాందోళనలు చెందకుండా, ధైర్యంగా ఉండాలని హెటిరో యాజమాన్యం విజ్ఞప్తిచేసింది. భవిష్యత్తులోనూ ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చారు.

## సిఎంఆర్ఎఫ్ అందజేసిన టిజిఐఐసి చైర్మన్

**సదాశివపేట, జనవరి 5, ప్రభాతవార్త:**
ఆరోవార్డు శ్రీకృష్ణనగర్ కాలనీకి చెందిన గౌరీ జస్వంత్‌సింగ్ అనే ఏడు సంవత్సరాల అబ్బాయికి కడుపులో ఇన్ఫెక్షన్ ఉండడంతో చికిత్స కోసం ఆర్థిక స్తోమత లేకపోవడంతో వార్డు కౌన్సిలర్ గుండు రవి దృష్టికి తీసుకెళ్లడంతో టిజిఐఐసి చైర్‌పర్సన్ నిర్మలాజగ్గరెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ.1,50,00 ఇప్పించడం జరిగింది. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ పిల్లోడు విశ్వనాథం, మాజీ కౌన్సిలర్ గుండు రవి, లక్ష్మీప్రసన్న, శంకర్‌గౌడ్, పట్లూరి నాగరాజుగౌడ్, వాజిద్, బిసి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పట్నం సుభాష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చిరు, వార్డు ఇన్చార్జిలు శరత్చంద్ర, తుకారాం, రాములుగౌడ్, వీరన్న, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా సంక్షేమ పథకాల అమలు

**-పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి**

**పటాన్‌చెరు, జనవరి 5, ప్రభాతవార్త:**
పటాన్‌చెరు నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి పూర్తి పారదర్శకతతో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. సోమవారం సాయంత్రం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని వివిధగ్రామాలు, మున్సిపాలిటీలు, డివిజన్లకు చెందిన 30మంది లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా మంజూరైన 12లక్షల96వేల రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే జిఎంఆర్ చేతులమీదుగా పంపిణీచేశారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ ఎంపిపి శ్రీశైలంయాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్‌కుమార్, ఐలేష్, ఆంజనేయులు, రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## రామ్‌కి గ్రూప్ అఫ్ కంపెనీ సహకారంతో ప్రభుత్వ పాఠశాలలో ఆర్వో వాటర్‌ప్లాంట్

**నర్సాపూర్, జనవరి 5, ప్రభాతవార్త:**
నర్సాపూర్ పట్టణంలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలకు రామ్‌కి గ్రూప్ ఆఫ్ కంపెనీ సహకారంతో ఏర్పాటుచేసిన ఆర్వో మినరల్ వాటర్‌ప్లాంట్ సోమవారం నర్సాపూర్ మునిసిపల్ 2వవార్డు మాజీ కౌన్సిలర్ ఎర్రగొళ్ల లతరమేష్‌యాదవ్‌తోపాటు రామ్‌కి గ్రూప్ ఆఫ్ కంపెనీ యాజమాన్యం రాధాకృష్ణ, సాయిల చేతులమీదుగా ప్రారంభించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్‌కి గ్రూప్ కంపెనీ యాజమాన్యానికి, సహకరించిన 2వవార్డు మాజీ కౌన్సిలర్ లతరమేష్‌యాదవ్‌లకు ఉపాధ్యాయ బృందాన్ని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సామ్యానాయక్, వీరేశం, సుచరిత, అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మరకత మల్లికార్జునస్వామి వార్షికోత్సవాలు

**-హాజరైన మాధవానంద సరస్వతిస్వామి**
**-ప్రత్యేకపూజలు చేసిన ఎమ్మెల్యే సునీతారెడ్డి**

**నర్సాపూర్, జనవరి 5, ప్రభాతవార్త:**
నర్సాపూర్ పట్టణంలో యాదవసంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీకేతకి భ్రమరాంబికాసహిత మరకత మల్లికార్జునస్వామి వార్షికోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాలకు రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి మాధవానందసరస్వతి స్వామి హాజరుకాగా, ఎమ్మెల్యే సునీతారెడ్డి ప్రత్యేకపూజలు చేశారు. ఉత్సవాల్లో నర్సాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్‌లు అశోక్‌గౌడ్, మురళియాదవ్, పిఎసిఎస్ చైర్మన్ రాజుయాదవ్, మల్లేష్‌యాదవ్, శ్రీశైలంయాదవ్‌లు కలిసి శ్రీమరకత మల్లికార్జునస్వామికి ప్రత్యేకపూజలు చేశారు. ఉత్సవాల్లో భాగంగా దేవుని కల్యాణం, అభిషేకం, బోనాల ఊరేగింపుతోపాటు ఆలయపూజారి హరిప్రసాద్‌శర్మ వేద మంత్రాలతో ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం రంగంపేట పీఠాధిపతి మాధవానందస్వామి భక్తులకు ప్రవచనాలు ప్రబోధించారు. కార్యక్రమంలో వివిధ రాజకీయనాయకులతోపాటు యాదవసంఘం సభ్యులు, పట్టణప్రజలు అధికసంఖ్యలో మల్లికార్జునస్వామిని దర్శించుకున్నారు.

## ఓటర్ల డ్రాఫ్ట్ రోల్ పబ్లికేషన్‌పై రాజకీయపార్టీలతో సమీక్షాసమావేశం



రాజకీయ పార్టీలతో సమావేశం ఏర్పాటు చేసిన కమిషనర్

**గుమ్మడిదల, జనవరి 5, ప్రభాతవార్త:**
గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలో 2026 మున్సిపాలిటీ సాధారణ ఎన్నికలను పురస్కరించుకొని మున్సిపల్ కమిషనర్ ఆదేశానుసారం 22 వార్డులవారీగా సిద్ధంచేసిన ఓటర్ల డ్రాఫ్ట్ రోల్ పబ్లికేషన్ జాబితాపై అన్ని రాజకీయపార్టీల నాయకులతో సమీక్షాసమావేశాన్ని గుమ్మడిదల మున్సిపాలిటీ కార్యాలయంలో నిర్వహించారు. ఈసమావేశానికి మున్సిపల్ కమిషనర్ దశరథ్ అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, న్యాయంగా నిర్వహించేందుకు ఓటర్లజాబితా సక్రమంగా సిద్ధంచేయడం అత్యంత కీలకమని తెలిపారు. ప్రతి అర్హుడైన ఓటరు పేరు జాబితాలో ఉండేలా, అలాగే అర్హతలేని పేర్లు తొలగించేలా రాజకీయపార్టీల సహకారం అవసరమని కమిషనర్ పేర్కొన్నారు. 22 వార్డుల వారీగా విడుదల చేసిన డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను పరిశీలించి, ఏవైనా తప్పులు, అభ్యంతరాలు లేదా సవరణలు ఉంటే నిర్ణీత గడువు లోపల సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. కొత్త ఓటర్ల నమోదు, పేర్లసవరణ, చిరునామా మార్పులు వంటి అంశాలపై నాయకులు ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు. సమావేశంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, అలాగే వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొని తమ అభిప్రాయాలు, సూచనలు వ్యక్తంచేశారు. ఎన్నికల నిర్వహణలో మున్సిపాలిటీ అధికారులు తీసుకుంటున్న చర్యలను రాజకీయ నాయకులు అభినందించారు. మొత్తానికి 2026 సాధారణ ఎన్నికలు ప్రశాంతంగా, ప్రజాస్వామ్య విలువలకు అనుగుణంగా నిర్వహించేందుకు ఈ సమావేశం కీలకంగా నిలిచిందని పాల్గొన్న నాయకులు అభిప్రాయపడ్డారు.

## మధ్యాహ్న నిత్య అన్నదానం ఏర్పాటుకు విజ్ఞప్తి

**గుమ్మడిదల, జనవరి 5, ప్రభాతవార్త:**
గుమ్మడిదల మున్సిపాలిటీపరిధిలోని మండలకేంద్రమైన గుమ్మడిదలకు ప్రతిరోజూ వివిధ పనుల నిమిత్తం మారుమూల గ్రామాల నుంచి ప్రజలు పెద్దసంఖ్యలో వస్తున్నారు. ముఖ్యంగా గుమ్మడిదలమండల నలువైపుల దూరప్రాంతంనుండి, గ్రామాలనుంచి ఎమ్మార్వోకార్యాలయం, ఎంపిడివో కార్యాలయం, వ్యవసాయశాఖ, మున్సిపల్ కార్యాలయాల పనులకోసం ఉదయంనుంచే గుమ్మడిదలకు చేరుకుంటున్నారు. కార్యాలయాల చుట్టూ తిరుగుతూ పనులు పూర్తయ్యేసరికి సాయంత్రం అవుతుండటంతో మధ్యాహ్న భోజనం చేసేందుకు సరైన సదుపాయం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పలువురు గ్రామస్థులు వాపోతున్నారు. గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన సదుపాయం ఏర్పాటుచేసి అన్నదాన కార్యక్రమం చేపట్టాలని పలువురు గ్రామస్థులు కోరుతున్నారు.

## జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం

**సంగారెడ్డి మున్సిపాలిటీ, డిసెంబరు 5, ప్రభాతవార్త:**
సంగారెడ్డిలోగల రైతు శిక్షణాకేంద్రంలో జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం సోమవారం నిర్వహించారు. సమావేశానికి మధ్యతెలంగాణ మండలంసహా పరిశోధనా సంచాలకులు డాక్టర్ ఆర్.ఉమారెడ్డి అధ్యక్షతన వ్యవసాయశాస్త్రవేత్తలతో రైతులకు సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పరిశోధన ఫలితాలు విస్తృతంగా ఉన్నాయని, విస్తరణ కార్యక్రమాల అభివృద్ధి మన జిల్లాలో రైతులకు ఎలా అమలు అవుతున్నాయో క్లుప్తంగా వివరించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి కె.శివకుమార్, జిల్లా ఉద్యాన వనశాఖ అధికారి సోమేశ్వర్, యూనివర్సిటీ ప్రత్యేక అధికారి వసంత, శాస్త్రవేత్తలు కె.రాహుల్ విశ్వకర్మ, డా.ఎ.నిర్మల, డా.కె.అరుణ, డా.పల్లవి, రైతులు తదితరులు పాల్గొన్నారు.


యోగ చేస్తున్న దృశ్యం

## విద్యార్థులు ఏకాగ్రతకు మార్గం మెడిటేషన్, యోగ

**కోహెడ, జనవరి 5, ప్రభాతవార్త :** విద్యార్థులు ఏకాగ్రతను పెంచుకునే ఏకైక మార్గం మెడిటేషన్, యోగ అని స్టూడెంట్ కౌన్సిలర్ వడ్డేపల్లి రాజ మౌళి అన్నారు. మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల కోహెడ లో ఇంటర్మీడియట్ కమిషనర్ ఆదేశాల మేరకు విద్యార్థులకు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, ఆరోగ్యం మెరుగుపడుట కోసం మెడిటేషన్, యోగ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలు దగ్గరగా ఉండడంతో విద్యార్థుల్లో ఉన్నటువంటి ఆందోళన తగ్గించడానికి పరీక్షల భయం పోగొట్టడానికి యోగ, మెడిటేషన్ సరైన పరిష్కార మార్గం అని తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపల్ యాదగిరి, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సులభమైన విధానంలో విద్యాబోధన : ఎంఇవో


గ్రంథాలయాన్ని పరిశీలిస్తున్న ఎంఈవో, ఎంపిడివో, ఉపాధ్యాయులు

**మర్కుక్, జనవరి 5 (ప్రభాతవార్త):** విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యను సులభమైన విధానంలో బోధించడం జరుగుతుందని మండల విద్యాధికారి వెంకటరాములు తెలిపారు. సోమవారం మర్కుక్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన గ్రంథాలయాన్ని సర్పంచ్ బి.రాణిమల్లేశం, ఎంపిడివో విక్రమ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈవో వెంకటరాములు మాట్లాడుతూ రూమ్ టు రీడ్ స్వచ్ఛంద సంస్థ సౌజన్యంతో అత్యాధునిక గ్రంథాలయాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. గ్రంథాలయంతో విద్యార్థులకు మరింత మెరుగైన విద్య సులభంగా అందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు వెంకటేశం, ప్రధానోపాధ్యాయులు సరిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టాలి : ఎంపిడివో


తీగుల్‌లో నర్సరీని పరిశీలిస్తున్న ఎంపిడివో శ్రీనివాస్‌వర్మ

**జగదేవ్‌పూర్, జనవరి 5 (ప్రభాతవార్త):** ప్రతి గ్రామంలో అపరిశుభ్ర వాతావరణం నెలకొనకుండా పారిశుధ్య పనులు నిర్వహించాలని ఎంపిడివో శ్రీనివాస్‌వర్మ అన్నారు. సోమవారం మండలంలోని తీగుల్, రాంనగర్, పీర్లపల్లి తదితర గ్రామాలను సందర్శించారు. ఇందులో భాగంగా తీగుల్ గ్రామంలో సర్పంచ్ రజితతో కలిసి నర్సరీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎక్కడా పిచ్చి మొక్కలు లేకుండా, చెత్త ఎక్కడపడితే అక్కడ వేయకుండా నిర్మూలన చర్యలు చేపట్టాలన్నారు. నర్సరీలో నూతనంగా మొక్కలను పెంచడానికి ఏర్పాట్లను సిద్ధం చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ఉపాధిహామీ పథకం ద్వారా అందించే వివిధ అభివృద్ధి పనులను ప్రజలు, రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఎండి.ఖాజామొయినొద్దీన్, తీగుల్ ఉపసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, గజ్వేల్ ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, పిఏసిఎస్ మాజీ డైరెక్టర్ భూమయ్య, మాజీ సర్పంచ్ ఎల్లయ్య, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఎస్‌జిటియు క్యాలెండర్ ఆవిష్కరణ


ఎస్‌జిటియు క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

**జగదేవ్‌పూర్, జనవరి 5 (ప్రభాతవార్త):** మండలకేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం ఎస్‌జిటియు నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి సైదులు హాజరై క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్‌జిటియు మండల అధ్యక్షుడు అంకం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ముందుండి ఉద్యమించే సంఘం ఎస్‌జిటియు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పృథ్వీ, జిల్లా కార్యదర్శి మురళి, మాధవి, మహిళా అధ్యక్షురాలు రాజేశ్వరి, ఉపాధ్యక్షుడు కిరణ్, ఎస్తేర్ రాజి, ఎం.లక్ష్మి, కోశాధికారి శివకేశ్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు దుప్పట్ల పంపిణీ

**జగదేవ్‌పూర్, జనవరి 5 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో పేదలకు శ్రేష్ఠ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సర్పంచ్ పోసాన్‌పల్లి రాజుదుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజు మాట్లాడుతూ చలికాలంలో శ్రేష్ఠ ఫౌండేషన్ పేదలకు దుప్పట్లు పంపిణీ చేయడం అభినందించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ అక్కరాజు నాగరాజు, పంచాయతీకార్యదర్శి విక్రమ్, నాయకులు తలకొక్కుల శ్రీశైలం, శ్రేష్ఠ ఫౌండేషన్ తిమ్మాపూర్ గ్లోబల్ గాస్పల్ చర్చ్‌పాస్టర్స్ జి.స్వామి, ఏసు రత్నం, వార్డుసభ్యులు కిష్టయ్య, అనుజ, సుదర్శన్, కవిత మహేష్, సత్య నారాయణ, శ్రీకాంత్, సత్యానందం, శేఖర్, నరేంద్ర, మల్లేష్ పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ జాతర నూతన కమిటీ

**అక్కన్నపేట, జనవరి 5, ప్రభాతవార్త :** మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే సమ్మక్క సారలమ్మ జాతర నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. జాతర చైర్మెన్‌గా చిలువూరి శరత్‌రెడ్డి, వైస్ చైర్మన్‌గా జంగాపల్లి రామచంద్రం, కోశాధికారిగా మెడబోయిన కనకయ్యను గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వారిని శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ శరత్‌రెడ్డి మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు ఏర్పడకుండా అన్ని వసతులు కల్పిస్తామని, ఈ నెల ఆఖరిలో జరగే జాతరను విజయవంతం చేయడానికి సహకరిస్తామన్నారు. కార్యక్రమంలో జాతర కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


నూతన కమిటీ సభ్యులను సత్కరిస్తున్న దృశ్యం

# హరీష్‌రావు మాట్లాడేవన్నీ అవాస్తవాలే

### కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు


మాట్లాడుతున్న అత్తు

**సిద్దిపేట అర్బన్, జనవరి 5, ప్రభాతవార్త :** అబద్దాల పునాదిపై ఏర్పాటైన బిఆర్ఎస్ భవన్ సాక్షిగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు నదీ జలాలపై వాస్తవం మాట్లాకుండా అబద్దాలు మాట్లాడడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎం.డి.ఇమామ్(అత్తు) మండిపడ్డారు. జిల్లా కేంద్రంలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రజలు నమ్మి పదేళ్ల కెసిఆర్‌కు అధికారం ఇస్తే ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోకుండా మోసం చేయడమే పనిగా పెట్టుకున్నారని పేర్కొన్నారు. నదీ జలాలపై రాష్ట్రానికి రావాల్సిన వాటాపై అసెంబ్లీలో మాట్లాకుండా అసెంబ్లీ సమావేశాలను బాయ్‌కట్‌చేసి పార్టీ ఆఫీసులో మాట్లాడడం సరికాదన్నారు. అసెంబ్లీలో సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పె ధైర్యం లేక సమావేశాలను బాయ్ కట్ చేశారని తెలిపారు. రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి హరీష్‌రావు కొత్త కొత్త డ్రామాలకు తెరలేపుతున్నారని తెలిపారు. పదేళ్ల పాటు రాష్ట్రాన్ని బిఆర్ఎస్ నాయకులు దోచుకుతిన్నారని ఆరోపించారు. ఆర్థిక మోసాలకు పాల్పడిన కెసిఆర్ కుటుంబ సభ్యుల నుంచి దోచుకున్న డబ్బు, కబ్జా చేసిన భూములను సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వ స్వాధీనం చేసుకోవాలన్నారు. త్వరలో కెసిఆర్ కుటుంబం జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే మరో పదేళ్ల కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండాలని చెప్పారు. కాంగ్రెస్ సర్కార్‌తోనే రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందడంతోపాటు బడుగు, బలహీనవర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు.

సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మధు, గాయజుద్దీన్, హర్షద్, బాబా విజయ్, డానియల్, శేషు, రాజారెడ్డి, సంతోష్‌గౌడ్ నజ్జు తదితరులు పాల్గొన్నారు.


మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న మాజీ మున్సిపల్ చైర్మన్

## వార్డుల విభజనలో వెల్లువెత్తుతున్న నిరసనలు

**గజ్వేల్, జనవరి 5 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞా పూర్ మున్సిపాలిటీలో వార్డుల విభజనలో పూర్తి అన్యాయం జరిగిందంటూ పెద్దఎత్తున నిరసనలు చేపడుతున్నారు. 20 వార్డులకు చెందిన పలు పార్టీల నాయకులు వార్డుల విభజనపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సోమవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సి పల్ మాజీ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరాతో పాటు బిఆర్ఎస్ నేత గోలి సంతోష్ మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా ఆర్అండ్ఆర్ ముంపు గ్రామాలు మున్సిపాలిటీలో విలీనం కావడంతో46,740 ఓటర్లు మున్సిపాలిటీ ఉన్నారని, 20 వార్డులుగా ఉన్న మున్సిపాలిటీని 30 నుంచి 32 వార్డులకు పెంచాలని డిమాండ్ చేశారు. వార్డులు పెంచకుండా 20 వార్డుల్లోనే ఒక్కో వార్డుకు 2,500 ఓటర్లను కేటాయించడం సమంజసం కాదన్నారు. గోలి సంతోష్ మాట్లా డుతూ పాత 17వ వార్డును రెండు వార్డుల్లో కలపడం వల్ల అభివృద్ధికి ఆమడ దూరం అవుతుందన్నారు. ఇతర వార్డులను కలిపి అన్ని వార్డులలో ఓటర్లను విచ్ఛిన్నం చేసే ప్రయత్నం అధికారులు చేశారని, అధికా రులు వార్డుల విభజనలో పూర్తిగా విఫలమయ్యార న్నారు. ఇప్పటికైనా గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో వార్డుల విభజన సరైన పద్ధతిలో చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు గుంటుకు రాజు, పాత రాజు, మహిపాల్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, మస్తాన్‌వల్లీ, వెంకటేశ్వర్లు, రజనీకాంత్, నరేందర్, ఎక్కలిదేవ్ కనకయ్య, బిఆర్ఎస్ పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు గడియారం స్వామిచారి, ఊడెం కృష్ణారెడ్డి, బొగ్గుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ పాలిట శాపంగా మారిన కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు

### -బిజెపి పట్టణ అధ్యక్షుడు మనోహర్‌యాదవ్

**గజ్వేల్, జనవరి 5 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పాలిట కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు శాపంగా మారాయని బిజెపి పట్టణ అధ్యక్షుడు మనోహర్‌యాదవ్ విమర్శించారు. సోమవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని మల్లన్నసాగర్ ముంపు బాధితులను విలీనం చేస్తూ ప్రభుత్వం నిర్ణయం అనంతరం జరుగుతున్న ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన ఆల్ పార్టీ మీటింగ్‌లో అన్ని పార్టీల మాజీ ప్రజాప్రతినిధులు హాజరై వారి సలహాలు, సూచనలు కమిషనర్ దృష్టిలో ఉంచుతూ బిజెపి పక్షాన వార్డులు పెంచాలని కమిషనర్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. గజ్వేల్-ప్రజ్ఞా పూర్ మున్సిపాలిటీలో 20 వార్డులను ప్రకటించడం దురదృష్టకరమన్నారు. రానున్న రోజుల్లో వార్డుల్లో పాలన పరంగా, అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. గజ్వేల్ ఎమ్మెల్యే కెసిఆర్ అసెంబ్లీలో ఈ విషయాలపై చర్చించక పోగా, కేవలం ఫాంహౌస్‌కు పరిమితం కావడం దురదృష్టకరమన్నారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్న ఇంచార్జ్ మంత్రులు ఉన్నా గజ్వేల్ నియోజక వర్గ సమస్యలపై, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీపై దృష్టి సారించకపోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా వార్డులను పెంచి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నత్తి శివకుమార్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు చెప్యాల వెంకట్‌రెడ్డి, మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శులు నాయిని సందీప్‌కుమార్, మాద్గురి నరసింహముదిరాజ్, పట్టణకార్యదర్శి కాశమైన సందీప్‌కుమార్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌వి ఆధ్వర్యంలో ఆందోళన

**సిద్దిపేట అర్బన్, జనవరి 5, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మిట్టపల్లి సమీపంలోగల కస్తూర్భాగాంధీ పాఠశాల ఎదుట బిఆర్ఎస్‌వి నాయకులు సోమవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా అర్బన్‌శాఖ అధ్యక్షుడు పయ్యావుల శ్యామ్‌యాదవ్ మాట్లాడుతూ ఈనెల 2న పాఠశాలలో చిన్నారి మృతిపై పూర్తి విచారణ జరిపి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని గురుకులాలను కేజీబీవీలను అధికారులు పర్యవేక్షించి విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్నివసతులు కల్పించాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో విద్యార్థులకు ఇబ్బందులు రాకుండా చూసిందని ప్రస్తుత ప్రభుత్వం గురుకులాలను సాంఘీక సంక్షేమ పాఠశాలలను పట్టించుకోవడం లేదన్నారు. కలెక్టర్ సంఘటనపై పూర్తి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని లేనియెడల కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు పరుశరాములు, ప్రశాంత్, రమేష్, సందీప్, చింటూ, ఇమ్రాన్,సందీప్, సంపత్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.


పొట్లపల్లి ఆలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న హిందూ సంఘాలు

## పొట్లపల్లి దేవస్థానాన్ని అభివృద్ధి చేయాలి

### ఆలయం ఎదుట హిందూ వాహిని, హిందూ సంఘాల నిరసన

**హుస్నాబాద్ రూరల్, జనవరి 5, ప్రభాతవార్త :** మండలంలోని పొట్లపల్లి గ్రామంలోగల శ్రీస్వయంభూ రాజరాజేశ్వరస్వామి ఆలయాన్ని మంత్రి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేస్తూ హిందూవాహిని, హిందూ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ సంఘా నాయకులు బత్తుల శంకర్‌బాబు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో వేములవాడ పుణ్యక్షేత్రం తరువాత పొట్లపల్లి దేవస్థానాన్ని ఆ స్థాయిలో అభివృద్ధి చేస్తానని, మంత్రి పొన్నం ప్రభాకర్ ఎన్నికల సమయంలో బాండ్ పేపర్ రాసి హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీని నెరవేర్చాలన్నారు. మాజీ ఎమ్మెల్యే నిరక్ష్యం కారణంగా గుడి అభివృద్ధి జరగలేదని, ఇప్పుడు హామీ ఇచ్చిన మంత్రి అయినా అభివృద్ధి చేస్తారని, భక్తులు, ప్రజలు ఆశించిన ఫలితం కనిపించడం లేదన్నారు. మహాశివరాత్రి పర్వదినాన భక్తులకు కనీస సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. మంత్రి ఆలయంలో టాయిలెట్స్, మంచినీటి సౌకర్యం, విశ్రాంతి భవనాలు, షెడ్స్, ఆలయ ముఖద్వార నిర్మాణం పూర్తి చేసి, మహాశివరాత్రి వరకు భక్తులకు సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో హిందూ సంఘాల నాయకులు కవ్వ వేణుగోపాల్‌రెడ్డి, పెందోట అనిల్, గోళ్లపెల్లి వీరాచారి, గాదాసు రాంప్రసాద్, వరియోగుల అనంతస్వామి, పోలోజు రాజేందర్ చారి, వడ్డేపల్లి లక్ష్మయ్య, అశాడపు శ్రీనివాస్, బొప్పిశెట్టి సాయిరామ్, అబ్బిడి లింగారెడ్డితో పాటు తదితరులు ఉన్నారు.

## ఉచిత గర్భకోశ వ్యాధి నివారణ చికిత్స శిబిరం

**టేక్మాల్, జనవరి 5, ప్రభాతవార్త:** మండలపరిధిలోని బోడగట్టు గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సోమవారం పశు సంవర్ధక శాఖ సహకారం మెదక్ డియల్‌డిఏ ఈఓ డాక్టర్ ప్రభాకర్ ఆధ్వర్యంలో డాక్టర్ సౌమ్య టేక్మాల్ డా. నాగరాజు ఉచిత గర్భకోశ వ్యాధి నివారణ చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాడి పశువుల్లో గర్భకోశ నివారణకి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూంరెడ్డి, సిబ్బంది హను మంతు, గోపాలమిత్ర సూపర్వైజర్ శ్రీనివాస్ రెడ్డి, గోపాలమిత్ర, రవీందర్, దీపక్ కుమార్, దేవరాజ్, గోపాలమిత్ర జిల్లా అధ్యక్షుడు మల్లేశం గౌడ్, హాస్పిటల్ సిబ్బంది ఆనంద్ పాడి రైతులు పాలొన్నారు.

## ధూంధాం కళాకారుల హర్షం

**హుస్నాబాద్ టౌన్, జనవరి 5, ప్రభాతవార్త :** ఉద్యమ కళాకారులకు సాంస్కృతిక సారధిలో ఉద్యోగాలు కల్పనకు అసెంబ్లీలో బిల్లు ఆమోదించిన సిఎం రేవంత్‌రెడ్డికి ధూంధాం కళాకారుడు పొన్నాల అశోక్ కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం పట్టణంలో కళాకారులతో కలిసి ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ కళాకారులకు ఇచ్చిన హామీని అమలు చేసేందుకు జీవో ప్రవేశపెట్టి బిల్లు పాస్ చేసినందుకు వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతోపాటు, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మంత్రులు పొన్నం ప్రభాకర్, చైర్మన్ వెన్నెల గద్దర్‌ల కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన ధూంధాంకళాకారులను గత ప్రభుత్వం లో అన్యాయం జరిగిందని 12 సంవత్సరాలుగా ఉపాధి ఉద్యోగాల కోసం పోరాడుతున్న మాకు రేవంత్ సర్కార్ ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగాలు కల్పిస్తామని అసెంబ్లీలో జీవో బిల్లు పాస్ చేసి మా బ్రతుకుల్లో వెలుగులు నింపబోతున్న ప్రభుత్వానికి రుణపడి ఉంటామన్నారు.

## బలహీన వర్గాల పక్షాన ప్రభుత్వానికి కృతజ్ఞతలు

**హుస్నాబాద్ రూరల్, జనవరి 5, ప్రభాతవార్త :** విదేశాల్లో చదువుకోవాలని ఆసక్తి ఉండి ఆర్థికంగా వెనుకబడిన వారికోసం రాష్ట్ర ప్రభుత్వం ఓవర్సీస్ స్కాలర్‌షిప్ ద్వారా ఆర్థికసహకారం అందిస్తుండగా ఇందుకోసం గత ప్రభుత్వ హయాంలో 300 మంది విద్యార్థులను ఎంపికచేస్తే దానిని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సంవత్సరం నుండి ఆ సంఖ్యను 700 మందికి పెంచుతూ తీసుకున్న నిర్ణయానికి బీసీ ఐక్యవేదిక కన్వీనర్ మార్క అనిల్‌గౌడ్ ప్రభుత్వానికి బలహీన వర్గాల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. సోమవారం రోజున పట్టణ కేంద్రంలో మాట్లాడుతూ తెలంగాణలో వెనుకబడిన వర్గాల పేద విద్యార్థులకు విదేశాల్లో చదివే అవకాశం వచ్చినప్పుడు ఆర్థిక పరిస్థితులు అడ్డం రాకూడదని ఓవర్సీస్ స్కాలర్‌షిప్ ద్వారా ప్రయోజనం చేకూరేలా గతంలో 300 మంది విద్యార్థులకు ఇస్తున్న స్కాలర్షిప్‌లను 700 మంది విద్యార్థులకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో చాలామంది పేద విద్యార్థులు విదేశాలకు వెళ్లి చదువుకోవడానికి అవకాశం దక్కుతుందని అన్నారు. విదేశాలకు వెళ్లి చదవాలని ఆలోచన ఉన్న ప్రతి పేద విద్యార్థి కష్టపడి చదివి మెరిట్ సాధించి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఓవర్సీస్ స్కాలర్షిప్ కు ఎంపికై అనుకున్న లక్ష్యాన్ని చేరుకొని తల్లిదండ్రుల కష్టానికి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలన్నారు.


మాట్లాడుతున్న సిఐ కోండ్ర శ్రీనివాస్

### మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై

## కేసు నమోదు చేస్తాం : సిఐ కోండ్ర శ్రీనివాస్

**హుస్నాబాద్ రూరల్, జనవరి 5, ప్రభాతవార్త :** మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లితండ్రులపై కేసులు నమోదు చేస్తామని సీఐ కోండ్ర శ్రీనివాస్ అన్నారు. సోమవారం రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్బంగా పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల విద్యార్థులకు ఎస్ఐ పాకాల లక్ష్మారెడ్డితో కలిసి రోడ్డు భద్రత, ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మానవ తప్పిదాల వల్లే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కారు నడిపే వారు సీటు బెల్టు ధరించడంతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణ కృషి చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతీ సంవత్సరం భద్రత వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంఈవో మనీలపాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల క్షేత్ర పర్యటన

**హుస్నాబాద్ రూరల్, జనవరి 5, ప్రభాతవార్త :** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల భౌతికశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో డిగ్రీ తృతీయ సంవత్సరం విద్యార్థులను విద్యుత్ ఉత్పత్తి, ప్రసారాలు, పంపిణీలపై అవగాహన పెంచడానికి పట్టణంలోని 132/33 కెవిఎస్ఎస్ సబ్‌స్టేషన్ 33/11 కెవి టౌన్ సెక్షన్‌లను సందర్శించినట్లు ప్రిన్సిపాల్ విజయగిరి బిక్షపతి తెలిపారు. ఈ సందర్బంగా విద్యార్థులకు సబ్ స్టేషన్‌లోని విద్యుత్ కేంద్రాల నుండి వచ్చే అధిక అధిక విద్యుత్‌ను స్వీకరించి అవసరమైన స్థాయికి తగ్గించి వినియోగదారులకు పంపే అంశాల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా ఇంజనీర్ మాట్లాడుతూ ట్రాన్స్ఫార్మర్లు సర్క్యూట్ బ్రేకర్లు, ఐసోలేటర్లు ఐసోబార్లు, బస్‌బార్లు,లోబ్రేకర్లు పనిచేసే విధానం వివరించారు. ఆపరేటర్ రాజు, రవీందర్‌లు విద్యుత్ సరఫరా ఎలా జరుగుతుందని, భద్రత చర్యలు, సబ్ స్టేషన్‌లో పాటించాల్సిన నియమాలు, ప్రమాదాల నివారణ గురించి వివరించారు. ఈ పర్యటనకు సమన్వయకర్తగా కే.రాజ్యలక్ష్మి ౖ, భౌతిక శాస్త్ర అధ్యాపకులు వ్యవహరించినట్లు చెప్పారు.

## మహిళ స్వయం సహాయక సంఘాలకు నూతన భవన ఏర్పాటు


స్థలాన్ని చదును చేయిస్తున్న నాయకులు

**చిలిపిచెడ్, జనవరి 5 ప్రభాతవార్త :** మహిళ స్వయం సహాయక సంఘాల సభ్యులకు మండల కేంద్రంలో నూతన భవనం ఏర్పాటుకై గ్రామ సర్పంచ్ అనిల్‌కుమార్ ఉప సర్పంచ్‌తో కలిసి స్థలాన్ని ఏర్పాటు చేశారు. స్థలాన్ని సోమవారం చదునుచేసి భవన నిర్మాణ పనులను త్వరలో ప్రారంభించనున్నట్లు చెప్పారు. దీంతో మహిళ సమాఖ్య సభ్యులకు సమావేశాలు నిర్వహించుకోవడానికి ప్రత్యేక భవనం ఏర్పాటైనందుకు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : ఎస్ఐ


హెల్మెట్ ధరించి వెళ్తున్న వాహనపుదారులను సన్మానిస్తున్న దృశ్యం

**టేక్మాల్, జనవరి 5, ప్రభాతవార్త:** రోడ్డు నిబంధనలను పాటిస్తూ ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎస్ఐ అరవింద్ కుమార్ అన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా సోమవారం టేక్మాల్‌లో వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనాలలో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు ధరించాలని, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలను తీసుకెళ్లాలన్నారు. మద్యం తాగి, సెల్‌ఫోన్ చూస్తూ డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించకూడదని చెప్పారు. అనంతరం నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడుపుతామని వాహనదారులతో ప్రతిజ్ఞ చేయించారు. హెల్మెట్ ధరించి వెళ్లున్న వారిని సన్మానించారు. కార్యక్రమంలో ఎఎస్ఐ క్రిష్ణ, హెడ్ కానిస్టేబుల్ దేవదాస్ ఉన్నారు.

## రామకృష్ణ, రఘురాంలను సన్మానించిన ప్రతాప్‌రెడ్డి


రామకృష్ణ, రఘురాంలను సన్మానిస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

**గజ్వేల్ టౌన్, జనవరి 5 (ప్రభాతవార్త):** కరాటే పోటీలో లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్ సాధించిన రామకృష్ణ, రఘురాంలను సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్బంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ 30 నిమిషాల్లో 600 కిక్స్ కొట్టి లిమ్కా బుక్ ఆఫ్ రికార్డు సాధించడం గర్వకారణమన్నారు. కార్యక్రమంలో రామకోటి రామరాజు, కరాటే మాస్టర్ దూలం కృష్ణ, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సర్పంచులకు ఘన సన్మానం

**కొండపాక, జనవరి 5, ప్రభాతవార్త :** కుకునూరుపల్లి మండల పరిధిలోని లకుడారం, మాత్‌పల్లి గ్రామాల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు సిహెచ్. శిల్పనర్సింలు, బచ్చలి శ్రీలతమహిపాల్‌ను సోమవారం వారి వారి గ్రామాల్లో దుబ్బాక యాదగిరి అధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎంపిటిసిల ఫోరం మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, రాయవరం రాజు, గౌస్, అరవింద్, కోడిత్యాల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.


లకుడారం సర్పంచ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

# పాఠశాల బస్సులో ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ఉండాలి

### ఇన్‌చార్జి డిటివో లక్ష్మణ్


మాట్లాడుతున్న లక్ష్మణ్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రతి పాఠశాల బస్సులో ఫస్ట్ ఎయిడ్ బాక్స్, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్ ఉండాలని రవాణాశాఖ జిల్లా ఇన్‌చార్జి అధికారి లక్ష్మణ్ సూచించారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా సోమవారం జిల్లా రవాణాశాఖ కార్యాలయంలో ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కిటికీలకు అడ్డంగా గ్రిల్స్‌తో పాటు అత్యవసర ద్వారం ఉండాలన్నారు. ప్రతి బస్సులో అటెండర్ అవసరమని, డ్రైవర్లు సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడుపుతున్నారా... లేదా అతివేగంగా నడుపుతున్నారా..అన్న విషయాన్ని పిల్లల నుంచి ప్రతి రోజు సమాచారం సేకరించి డ్రైవర్‌కు తగు సూచనలు ఇవ్వాలని చెప్పారు. పిల్లల భద్రతకు సంబంధించి యాజమాన్యం అన్ని రహదారి భద్రతా ప్రమాణాలను, నిబంధనలను పాటించాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పాఠశాల యాజమాన్యం ద్వారా ప్రతి పాఠశాల విద్యార్థి తల్లిదండ్రులకు రహదారి భద్రతకు సంబంధించిన ప్రమాణపత్రం, ప్రతిజ్ఞ పత్రం అందించినట్లు తెలిపారు. అనంతరం స్కూల్ యాజమాన్యానికి పలు రహదారి భద్రత సూచనలు చేశారు. మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ పి.శంకర్‌నాయారణ తదితరులు మాట్లాడారు. అనంతరం ఎంవిఐ శంకర్ నారాయణ పట్టణంలో పలుపాఠశాలల బస్సులను తనిఖీ చేశారు. ఆయా కార్యక్రమాలలో ఎంఎంవిఐ శ్రీకాంత్‌రెడ్డి, ప్రైవేటుస్కూల్స్ అసోసియేషన్‌సభ్యులు శ్రీనివాస్, మల్లారెడ్డి, భగవాన్‌రెడ్డి పాల్గొన్నారు.

## వసతిగృహం విద్యార్థులతో సమావేశం



ఎస్సీ వసతి గృహం విద్యార్థులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**సిర్గాపూర్, జనవరి 5, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన సిర్గాపూర్‌లోని ఎస్సీ వసతి గృహాన్ని ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సందర్శించి విద్యార్థులకు ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలో చోటు చేసుకుంటున్న సంఘటనలను, వార్డెన్ కిషన్‌నాయక్ వ్యవహరిస్తున్న తీరుపై విద్యార్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయారు. వసతి గృహంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని, విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అందుకుని ఉన్నతులుగా ఎదగాలని సూచించారు. సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఇంచార్జి వార్డెన్ సంతోష్, ఎఎస్‌డబ్లుఓ చందా శ్రీనివాస్, ఎస్ఐ మహేష్ పాల్గొన్నారు.

## సన్మానం అందుకున్న నేవీ యువకుడు



నేవీలో శిక్షణపొందిన యవకుడిని సన్మానిస్తున్న దృశ్యం

**నాగల్‌గిద్ద, జనవరి 5, ప్రభాతవార్త:**
నేవీలో శిక్షణ పూర్తిచేసుకున్న యువకుడిని ఎస్ఐ రామకృష్ణ, ఎఎస్ఐ రవికుమార్‌లు సోమవారం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. నేవీలో శిక్షణపూర్తిచేసుకున్న ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళానికి చెందిన దిలీప్‌ను సోమవారం పోలీసు ఠాణాలో సన్మానించారు. ఈసందర్భంగా ఎస్ఐ రామకృష్ణ మాట్లాడుతూ, యువకులు చెడుమార్గంలో పయనించకుండా క్రమశిక్షణతో రోజులను వెళ్లదీస్తే ఉన్నతశిఖరాలకు చేరుకోవడం తథ్యమని ఎస్ఐ, ఎఎస్ఐలు పేర్కొన్నారు.

## కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న సర్పంచ్



కాంగ్రెస్‌లో చేరిన కాట్రియాల సర్పంచ్ స్రవంతిరాజేందర్‌గుప్తా

**రామాయంపేట, జనవరి 5, ప్రభాతవార్త:**
రామాయంపేట మండలం కాట్రియాల గ్రామ సర్పంచ్ కొత్త స్రవంతి రాజేందర్‌గుప్తా సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందిన స్రవంతి రాజేందర్‌గుప్తాను మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కాంగ్రెస్‌పార్టీలోకి ఆహ్వానించారు. సోమవారం గ్రామంనుండి కార్యకర్తలతో తరలి వెళ్ళిన సర్పంచ్ దంపతులు మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి మైనంపల్లి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు గడిల నగేష్, కంలియా నాయక్, కాట్రియాల సిద్ధరాములు, ఎల్లం, రాగిశెట్టి సంజు, విట్టల్, కంది విట్టల్‌రెడ్డి, కొప్పుల భూషణం, మద్ది షాములు, బైగరి నాగరాజు, హంస రాజు, మద్దూరి శంకర్, మైలారం రమేష్, గౌరీ రాజు, మద్ది శ్యాములు, కమ్మరి రవి, అలీ, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సన్మానం అందుకున్న కార్మికులు



కార్పొరేటర్ పుష్పనగేష్‌ను, కార్మికులను సన్మానిస్తున్న దృశ్యం

**రామచంద్రాపురం, జనవరి 5, ప్రభాతవార్త:**
రామచంద్రాపురం కార్పొరేటర్‌గా ఎన్నికై 5సంవత్సరాలు పూర్తిచేసుకున్న కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్‌ను ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది కార్పొరేటర్‌ను, డివిజన్‌ను చెత్తరహిత డివిజన్‌గా మారేందుకు విధులు నిర్వహించిన శానిటేషన్ కార్మికులను శాలువాలతో సత్కరించారు. ఈసందర్భంగా కార్పొరేటర్ కార్మికులతోకలిసి సహపంక్తి భోజనంచేశారు.

## సర్పంచుల ఫోరమ్ ఉపాధ్యక్షులుగా చంద్రం కృష్ణాగౌడు ఏకగ్రీవ ఎన్నిక



సర్పంచ్ చంద్రం కృష్ణాగౌడును సన్మానిస్తున్న సుహాసినిరెడ్డి

**కౌడిపల్లి, జనవరి 5, ప్రభాతవార్త:**
కౌడిపల్లి సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు, కౌడిపల్లి గ్రామసర్పంచ్ చంద్రం కృష్ణాగౌడు జిల్లా సర్పంచులఫోరమ్ ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం మెదక్ పట్టణంలోని వెంకటేశ్వర గార్డెన్‌లో ఏర్పాటు చేసిన జిల్లా సర్పంచుల ఫోరమ్ కార్యవర్గ ఎన్నికలను మెదక్ జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యకులు రెడ్డిపల్లి ఆంజనేయులుగౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో ఈయనతోపాటు సర్పంచులు తిరుపతిరెడ్డి, కుర్మ స్వప్నశేఖులు ఆర్యవైశ్యసంఘ కార్యవర్గసభ్యులు కౌడ శ్రీనివాస్ గుప్తా, కుర్మసంఘం నాయకులు కుర్మ లక్ష్మణ్‌యాదవ్, ఉపసర్పంచులు ఒబలాషి శ్వేతామల్లికార్జున్‌గౌడ్, మంగళపర్తి శ్రీకాంత్, నాయకులు ఉడుత రాజు, నాండ్ల వెంకటేశంగుప్తా, రాగుల భూమయ్య పటేల్, చంద్రం శుభాష్‌గౌడ్, దర్జి రమేష్, రమేశ్‌గౌడ్, ఒబలాషి సత్యనారాయణగౌడ్, పుండరీకంగౌడ్, వీరేశంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రమౌళీశ్వర ఆలయంలో ప్రత్యేకపూజలు చేసిన మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌స్వరూప్‌శెట్కార్

**నారాయణఖేడ్, జనవరి 5, ప్రభాతవార్త:**
నారాయణఖేడ్ పట్టణానికి చెందిన మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్‌శెట్కార్ తీర్థయాత్రలో భాగంగా, ఆంధ్రప్రదేశ్‌లోని కడప జిల్లాలో గల పురాతన చంద్రమౌళీశ్వర ఆలయంలో ప్రత్యేకపూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులకు ప్రసాదంతోసహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఆయనవెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు వీరిశెట్టి, శంకర్, లక్ష్మన్, బాబురావుదేశాయ్, సతీష్‌శెట్కార్, వికారాబాద్ రాజు, మురళీధర్ తదితరులు వున్నారు.

# తెల్లాపూర్ సర్కిల్ అంశాన్ని రాజకీయం చేయొద్దు

**-కాంగ్రెస్‌పై ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు**
**-విలేకరులతో కాంగ్రెస్‌నేతలు ప్రభాకర్‌రెడ్డి, రవీందర్**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న తెల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి

**రామచంద్రాపురం, జనవరి 5, ప్రభాతవార్త:**
విద్యుత్‌నగర్‌ను తెల్లాపూర్ సర్కిల్‌లో కలపాలన్న అంశాన్ని రాజకీయ వేదికగా మార్చడం సరికాదని, కాంగ్రెస్‌పై ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని తెల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలకమర్రి ప్రభాకర్‌రెడ్డి, తెల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ లెలిజల రవీందర్‌లు అన్నారు. సోమవారం ఏర్పాటుచేసిన విలేకరులసమావేశంలో ప్రభాకర్‌రెడ్డి, రవీందర్‌లు పార్టీనాయకులతో కలిసి మాట్లాడుతూ, మాజీసర్పంచ్ సోమిరెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన రిలే నిరాహార దీక్షను తాము వ్యతిరేకించడం లేదని, సమస్యను పరిష్కరించుకునేందుకు పార్టీలకు అతీతంగా తాము ముందుకు వచ్చామని, స్థానిక కాంగ్రెస్ నాయకులపై బిఆర్ఎస్ అసత్య ఆరోపణలు చేయడం తగదని హెచ్చరించారు. తెల్లాపూర్ మున్సిపాలిటీని జిహెచ్ఎంసిలో కలపడం ఆనందకర విషయమన్నారు. భారతీనగర్ డివిజన్‌లో వార్డు సభ్యులు ఉండటం, ఆన్‌లైన్ సేవల ద్వారా ప్రజలకు పనులు సులభంగా జరుగుతున్నాయని, పరిపాలనాపరంగా ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురికావడం లేదని అధికారులు స్పష్టంచేసినట్లు గుర్తుచేశారు. తెల్లాపూర్‌లో డివిజన్ కార్యాలయం ఉంటే అనుకూలంగా ఉంటుందన్నారు. బిఆర్ఎస్ నేతలకు చిత్తశుద్ధి ఉంటే ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం, జిహెచ్ఎంసి కార్యాలయాల ముందు కలిసి ధర్నా చేసేందుకు సిద్ధంగా ఉన్నారా అని సవాల్ విసిరారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ఆజిద్, మాజీ వార్డు సభ్యులు తూర్పు శ్రీను, కాలనీ అధ్యక్షులు అబ్దుల్ అజీమ్, నాయకులు ఎన్.కృష్ణ, అరుణ్ గౌడ్, బాబుగౌడ్, మాధవరెడ్డి, మురళి, అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

**నిరాహారదీక్షలో పాల్గొన్న బిఆర్ఎస్ నేతలు...**
తెల్లాపూర్ జిహెచ్ఎంసి డివిజన్‌ను సర్కిల్ కేంద్రంగా మార్చాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్‌చేస్తూ నిరాహారదీక్షలు చేపట్టారు. ఆదివారం భారతీనగర్ డివిజన్ పరిధిలోని న్యూ ఎంఐజి, విద్యుత్‌నగర్ సర్కిల్‌లో తెల్లాపూర్‌ను సర్కిల్ చేయాలని, విద్యుత్‌నగర్, వెలిమెలలను తెల్లాపూర్ డివిజన్‌లోకి మార్చాలని తెల్లాపూర్ మాజీసర్పంచ్ మల్లేపల్లి సోమిరెడ్డి సూచించారు. మాజీసర్పంచ్ సోమిరెడ్డి ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నేతలతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈసందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ న్యూ ఎంఐజి, విద్యుత్‌నగర్‌లను భారతీనగర్ డివిజన్‌లో, వెలిమెలను ముత్తంగి డివిజన్‌లో కలపనుండటంతో ప్రజలు పారిపాలనాపరంగా ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. న్యూ ఎంఐజి, విద్యుత్‌నగర్, వెలిమెలలను తెల్లాపూర్ డివిజన్‌లోనే ఉంచాలని సూచించారు. తెల్లాపూర్, రామచంద్రాపురం డివిజన్లను కలిపి తెల్లాపూర్‌ను సర్కిల్‌గాచేయాలని డిమాండ్ చేశారు. అమీన్‌పూర్‌ను సర్కిల్ చేస్తే ప్రజలు ఇబ్బందులు పడక తప్పదన్నారు. సమస్యలకు ప్రభుత్వం స్పందించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళనకు పూనుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములుగౌడ్, మున్సిపాలిటి బిఆర్ఎస్ అధ్యక్షులు దేవేందర్‌యాదవ్, మాజీ కౌన్సిలర్లు రవీందర్‌రెడ్డి, ఓటుట సుచరిత కొమురయ్య, లచ్చిరామ్‌నాయక్, బాలాజీ, శ్రీశైలంయాదవ్, చిట్టి ఉమేష్, నాయకులు సాగర్, ఉప్పరి రవి పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చారిత్రాత్మకం

**-శాసనసభలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి**

**సిర్గాపూర్, జనవరి 5, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని వాసర్‌లో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి అవకాశం కల్పించడం నియోజకవర్గంలో చారిత్రాత్మకం అని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సోమవారం జరిగిన శాసనసభలో అన్నారు. కార్పొరేట్ విద్య పట్టణాల్లో కాకుండా పల్లెటూర్లలో ఏర్పాటుచేయడం శుభపరిణామమని కొనియాడారు. మొదటి విడతలోనే ఇంటిగ్రేటెడ్ పాఠశాలను మంజూరు చేయడం పట్ల ఎమ్మెల్యే ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## సింగూరు ప్రాజెక్టులోకి 20లక్షల చేపపిల్లలు

**-జిల్లా మత్స్యశాఖ ఎడి మధుసూదన్**



సింగూరు ప్రాజెక్టులోకి 20లక్షల చేపపిల్లలను వదులుతున్న దృశ్యం

**పుల్‌కల్, జనవరి 5, ప్రభాతవార్త:**
ఉమ్మడి పుల్‌కల్ మండలంలోని సింగూరు ప్రాజెక్టులోకి మత్స్యకారుల ఉపాధి కోసం 20లక్షల చేపపిల్లలను వదలనున్నట్లు మత్స్యశాఖ జిల్లా సహాయ సంచాలకులు ఆర్ఎల్ మధుసూదన్ తెలిపారు. మొదటివిడతలో భాగంగా సోమవారం 2.70లక్షల చేపపిల్లలను వదిలినట్లు, విడతలవారీగా ప్రాజెక్టులోకి 20లక్షలచేపపిల్లలను వదులుతామన్నారు. కార్యక్రమంలో మత్స్య సహకారసంఘం జిల్లా అధ్యక్షులు గున్నాల నర్సింలు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మల్లన్నగారి దుర్గారెడ్డి, డిసిసిబి మాజీ డైరెక్టర్ రామచంద్రారెడ్డి, నాయకులు లక్ష్మారెడ్డి, గోవర్ధన్, తలారి అంజయ్య, సర్పంచ్ నందికంటి శ్రీనివాస్‌ముదిరాజ్, బోయిని శ్రీనివాస్, యాదగిరి, ఇటిక్యాల సురేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పోచాపూర్ బిఆర్ఎస్ అధ్యక్షులుగా సమ్మెని



పోచాపూర్ బిఆర్ఎస్ అధ్యక్షులు ఎంఇ సమ్మెని సన్మానిస్తున్నదృశ్యం

**సిర్గాపూర్, జనవరి 5, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని పోచాపూర్ గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులుగా యండి సమ్మెని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా సమ్మెని మాట్లాడుతూ గ్రామంలో పార్టీ అభ్యున్నతికి తన వంతు కృషి సల్పుతానన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మారుతి, మాజీసర్పంచ్ రాములు, మాజీ ఎంపిటిసి సభ్యులు కృష్ణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు బోనస్ చెల్లించండి

**పాపన్నపేట, జనవరి 5, ప్రభాతవార్త:**
సన్నవడ్లకు వెంటనే బోనస్ చెల్లించాలని కోరుతూ బిజెపి నాయకులు సోమవారం పాపన్నపేట తహసీల్దార్ సతీష్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు శ్రీరాం నరేష్, ఆకుల సుధాకర్, దుర్గయ్య, లక్ష్మణరావు, భాగేష్, జగదీశ్ గోపాల్, పెంటయ్య, ఏసు, సాయిబాబ, రాజేందర్, సత్యం, గోపాల్, జిన్న గోపాల్, విజయ్, తిరుపతి, సత్యనారాయణ, సాయిబాబ తదితరులు ఉన్నారు.

## సిర్గాపూర్ వసతిగృహంలో వాష్‌రూంల నిర్మాణం



సిర్గాపూర్ వసతి గృహం ఆవరణలో వాష్‌రూమ్‌ల నిర్మాణం దృశ్యం

**సిర్గాపూర్, జనవరి 5, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన సిర్గాపూర్‌లోని వసతిగృహంలో వాష్‌రూంల నిర్మాణానికి సోమవారం శ్రీకారం చుట్టారు. వసతిగృహంలో వాష్‌రూంలు లేక (వాడుకునే అవకాశం లేక) విద్యార్థులు ఇన్నాళ్లు పడ్డ కష్టాలు, అవస్థలు చెప్పనలవిగాకుండా ఉన్నాయి. పాడైన వాష్‌రూంలను తొలగించి వాటి స్థానంలో కొత్త వాష్‌రూంల నిర్మాణం పనులను ప్రారంభించారు. ఇటీవల వసతిగృహానికి ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి హాజరైన సందర్భంగా విద్యార్థులు వాష్‌రూంలు లేక పడుతున్న పాట్లను వివరించగా స్పందించిన ఎమ్మెల్యే వాష్‌రూంల నిర్మాణానికి చర్యలు తీసుకుని పనులు ప్రారంభం అయ్యేలా చేశారు. సర్పంచ్ శ్రీనివాస్‌రావు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## కోర్పోలులో ఇసుక నిల్వలను పరిశీలించిన తహసీల్దార్



ఇసుక కుప్పలను పరిశీలిస్తున్న తహసీల్దార్ నామాల కిష్టయ్య

**చౌటకూరు, జనవరి 5, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని కోర్పోలు గ్రామ శివారులో సీజ్ చేయబడిన అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుకను తహసీల్దార్ నామాల కిష్టయ్య మైనింగ్ రాయల్టీ ఇన్స్‌పెక్టర్ సైదులు, సిర్దవార్ ప్రమోద్‌కుమార్, పోలీసు సిబ్బందితో కలిసి సోమవారం పరిశీలించారు. గ్రామ శివారులోని మంజీరానది నుంచి ఇసుకను నది ఒడ్డుకు చేర్చి కుప్పలుగా ఉంచిన విషయంపై ఫిర్యాదు అందడంతో తహసీల్దార్ సూచనల మేరకు రెవిన్యూ సిబ్బంది ఇసుకను సీజ్ చేసిన విషయం పాఠకులకు విదితమే. సీజ్ చేసిన ఇసుకను త్వరలోనే వేలం వేస్తామని తహసీల్దార్ నామాల కిష్టయ్య తెలిపారు.

## గ్రామాల అభివృద్ధికి చేయూత ఇవ్వాలి...

**-మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రికి బహిరంగ లేఖ**

**పాపన్నపేట, జనవరి 5, ప్రభాతవార్త:**
గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం నిధులు విడుదల చేసి గ్రామాల అభివృద్ధికి చేయూత ఇవ్వాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రికి బహిరంగ లేఖ రాశారు. సోమవారం యూసఫ్‌పేటలోని ఆయన స్వగృహంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, గతరెండేళ్ళుగా ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాలు కుంటుపడిపోయాయని, గ్రామాల్లో త్రాగునీరు, పారిశుధ్యం లోపంతో నూతన సర్పంచులు నిధులలేమితో కొట్టుమిట్టాడుతున్నారని, మేజర్ గ్రామ పంచాయతీలకు రూ.50లక్షలు, మైనర్ పంచాయతీలకు రూ.30 లక్షలు, చిన్న పల్లెపంచాయతీలకు రూ.20లక్షల చొప్పున ప్రత్యేక నిధులు విడుదలచేసి నూతన సర్పంచులతో గ్రామాల అభివృద్ధికి చేయూత అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

# నేడు వరసిద్ధి వినాయక వార్షికోత్సవాలు

**-పీఠాధిపతి జ్ఞానేశ్వర్ బాల్‌రాజ్ మహారాజ్ రాక**



హద్నూర్‌లో కొలువున్న స్వయంభూ వరసిద్ధివినాయకుడు దృశ్యం

**న్యాల్‌కల్, జనవరి 5, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని హద్నూర్ గ్రామ శివారులో 226 సంవత్సరాల క్రితం స్వయంభువుగా ఉద్భవించి భక్తులచే నిత్యపూజలందుకుంటున్న స్వయంభూ శ్రీ వరసిద్ధివినాయక ఆలయం వార్షికోత్సవాలకు ముస్తాబయింది. భక్తుల కోర్కెలను వరాలుగా తీరుస్తున్న వరసిద్ధి వినాయక ఆలయానికి రంగులు అద్ది, మామిడి తోరణాలతో ముస్తాబు చేశారు. వినాయకుడికి ఇష్టమైన మంగళవారం సంకష్టహరచతుర్థి రావడంతో అంగారక సంకష్టహరచతుర్థిగా భక్తులు ఏకదంతుడిని దర్శించుకుంటారు. చందనలేపనం అందుకునే వినాయకుడి ఆలయం దక్షిణముఖంగా ఉండటం, విగ్రహ పరిమాణం పెరుగుతూ ఉండటం ఆలయ ప్రత్యేకతగా చెప్పవచ్చు. తాము భక్తిభావంతో కోరిన కోరికలను వరసిద్ధివినాయకుడు తీరుస్తున్నారని భక్తుల ప్రగాఢ నమ్మకం. ఆలయానికి ఆయా ప్రాంతాల నుంచి చేరుకున్న భక్తులకు, భక్తులసహకారంతో అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహిస్తూ ఉన్నారు. వార్షికోత్సవానికి ఆలయానికి జవీన్‌ముక్తి ఆశ్రమ పీఠాధిపతి జ్ఞానేశ్వర్ బాల్‌రాజ్‌మహారాజ్ హాజరవుతున్నట్లు గ్రామ, ఆలయ పురోహితులు పునీత్ దీక్షితులు తెలిపారు.

ఉత్సవాలను పురస్కరించు కుని ఉదయం 7గంటలకు రుద్రాభిషేకం, ఉదయం 9గంటలకు సహస్రమోదక హవనములు (1000), ఉదయం 10గంటలకు గణపతి మూలమంత్ర హోమాలు, మధ్యాహ్నం 1.30గంటలకు పూర్ణాహుతి, స్వామివారికి మంగళహారతి, భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అర్చకులు పునీత్ దీక్షితులు వివరించారు. ఆలయానికి హద్నూర్ గ్రామస్థులతోపాటు పరిసర గ్రామాలతో పాటు ఆయాప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి చందన లేపనుడిని దర్శించుకోనున్నారు.

## కౌన్సిల్ సమావేశాలకు మెట్రోలో బయల్దేరిన ఎమ్మెల్సీ



కౌన్సిల్ సమావేశాలకు మెట్రోలో వెళుతున్న ఎమ్మెల్సీ అంజిరెడ్డి

**రామచంద్రాపురం, జనవరి 5, ప్రభాతవార్త:**
కౌన్సిల్ శీతాకాల సమావేశాల్లో పాల్గొనేందుకు సోమవారం ఎమ్మెల్సీ డాక్టర్ చిన్నమైల్ అంజిరెడ్డి సాధారణవ్యక్తిలా మెట్రో రైలులో ప్రయాణం సాగించారు. మియాపూర్ మెట్రోస్టేషన్ నుంచి హైద్రాబాద్‌లోని అసెంబ్లీ (నాంపల్లి) మెట్రోస్టేషన్ వరకు ఎమ్మెల్సీ అంజిరెడ్డి ప్రయాణించారు. మెట్రో అందిస్తున్న సేవలపై, సౌకర్యాలపై ఎమ్మెల్సీ అంజిరెడ్డి ప్రయాణికులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మధ్యలో కూర్చుని, వారి బాగోగుల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజల సూచనలు ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని మెట్రో అఫిషియల్‌లకు ఎమ్మెల్సీ సూచించారు. మెట్రోలో ప్రయాణిస్తే తక్కువవ్యయంతోపాటు సమయాన్ని ఆదాచేసుకోవచ్చని, ప్రయాణం ప్రశాంతంగా ఉంటుందన్నారు.

## ఉపాధి హామీ పనులు ప్రారంభం..



పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

**చిలిపిచెడ్, జనవరి 5, ప్రభాతవార్త:**
కేంద్రప్రభుత్వం గ్రామీణప్రాంత ప్రజలకు స్వయం ఉపాధి కల్పించడం కోసం జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ప్రారంభించింది. ఈ పథకంతో గ్రామంలోని ప్రజలకు ఉపాధికల్పిస్తూ కనీసవేతనం అందిస్తూ జీవనోపాధి కల్పించింది. మెదక్‌జిల్లా చిలిపిచెడ్ మండలంలోని హైదరాబాద్ గ్రామంలో గ్రామసర్పంచ్ అనిల్‌కుమార్ ఉపాధిహామీ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ శివరాములు, ఉపాధిహామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యను నిర్వీర్యం చేసిన బిఆర్ఎస్ సర్కార్

**నారాయణఖేడ్, జనవరి 5, ప్రభాతవార్త:**
బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గతప్రభుత్వం విద్యను నిర్వీర్యం చేసిందని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సోమవారం అసెంబ్లీలో గళం లేవనెత్తినత్తారు. గతప్రభుత్వ హయాంలో విద్యకు సంబంధించి బడ్జెట్ తగ్గిస్తూ వచ్చిందన్నారు. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత విడతల వారీగా విద్యావ్యవస్థ పటిష్టం చేసేందుకు ప్రతి సంవత్సరం బడ్జెట్ పెంచుతుందన్నారు. మా వెనుకబడిన నారాయణఖేడ్‌లో టీచర్‌ల కొరత ఉండేదన్నారు. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి ఐన తర్వాత రాష్ట్రంలో 11000 ఉపాధ్యాయుల నియామకం చేపట్టారన్నారు. ఇంట్రిగ్రేటెడ్ యంగ్ ఇండియా పాఠశాలకోసం నారాయణఖేడ్‌కు ముందుగానే బడ్జెట్ ఇవ్వడం ఆనందదాయకం అన్నారు. బాలికల పాఠశాలలో మౌలిక వసతులు లేక చాలా ఇబ్బంది పడ్డారన్నారు. మా ప్రభుత్వం అమ్మ ఆదర్శం పేరిట అన్ని పాఠశాలలకు వసతులు కల్పించి పాఠశాలలను ఆదర్శంగా నడుపుతుందన్నారు.

## మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఎన్నికల పండుగ



మున్సిపల్ కార్యాలయం వద్ద వివిధ పార్టీల నాయకులు

**నారాయణఖేడ్, జనవరి 5, ప్రభాతవార్త:**
నారాయణఖేడ్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో సోమవారం వివిధపార్టీలకు సంబందించిన రాజకీయపార్టీల నాయకులతో మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ సమావేశం నిర్వహించారు. 15 వార్డులకుగాను 30 పోలింగ్‌స్టేషన్‌లు వుండనున్నట్లు ఆయన చెప్పారు. మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్నకొద్దీ, సోమవారం నారాయణఖేడ్ మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో సందడి నెలకొంది. అయాపార్టీల నాయకులు, ఆశావహులు రావడంతో అక్కడ వాతావరణం ఎన్నికలపండుగలాగ కన్పించింది. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ దారం శంకర్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు తాహెర్ అలీ, సాయిలు పటేల్, మాజీ కాన్సెలర్ నర్సింలు, సిపిఎంనాయకులు చిరంజీవిలు వున్నారు.

## రోడ్డుభద్రతపై వాహనచోదకులకు సిఐ అవగాహన




వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న సిఐ రేణుకరెడ్డి

**అల్లాదుర్గం జనవరి 5, ప్రభాతవార్త:**
ప్రతి వాహనచోదకుడు రోడ్డు నిబంధనలు పాటిస్తూ వాహనాలను తోలాల్సిన అవసరం ఉందని సిఐ రేణుకరెడ్డి సూచించారు. సోమవారం మండలకేంద్రమైన అల్లాదుర్గం నేషనల్‌హైవే అండర్‌పాస్‌వద్ద వాహనదారులకు రోడ్డుభద్రతపై సిఐ రేణుకరెడ్డి అవగాహన కల్పించారు. ద్విచక్రదారులు హెల్మెట్‌ను, కారుచోదకులు సీటుబెల్టులను విధిగా ధరించాలన్నారు. రోడ్డు నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని, అతివేగం, నిర్లక్ష్యం, మద్యంసేవించి వాహనాలను నడపడంతోనే జరుగుతున్నాయని గుర్తుచేశారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు తుచ తప్పకుండా పాటించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ శంకర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వైఫల్యాలకు చిరునామా కాంగ్రెస్ పాలన

**-విలేకరులతో జిఎంఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు**

**కల్హేర్, జనవరి 5, ప్రభాతవార్త:**
అమలుకు ఆస్కారంలేని హామీలు చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలకు చిరునామాగా మారిందని జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ నేత గుబ్బిపు మచ్చేందర్ ఆరోపించారు. మండల పరిధిలోని మార్డిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మచ్చేందర్ బిఆర్ఎస్ నాయకులతో కలిసి మాట్లాడుతూ, చేసినహామీలు అమలుకు నోచుకోలేకపోతుండటంతో విద్యార్థులు, రైతులు, ప్రజలు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతంగా ఉన్నాయన్నారు. నియోజకవర్గంలోని గురుకుల పాఠశాలలు, సంక్షేమ వసతిగృహాల్లో విద్యార్థులకు సక్రమంగా భోజనాలు అందడంలేదని, సిబ్బంది చేతివాటానికి విద్యార్థులు గురవుతున్నారని, సిర్గాపురం ఎస్సీ వసతిగృహం వార్డెన్‌ను ఉదహరించారు. నియోజకవర్గంలో బిఆర్ఎస్ పటిష్టత కోసం కృషి చేస్తున్నానని మచ్చేందర్ పేర్కొన్నారు.